


కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 11, మార్చి 2026 | 16 పేజీలు




# సమగ్ర అభివృద్ధే లక్ష్యం

2లో

**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దశాబ్దాల తర్వాత హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి రెండు సంవత్సరాల కాలంలోనే సమగ్రంగా అన్ని పథకాలు అమలు జరుపుతూ వస్తున్నామని, కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధికి రాష్ట్ర ప్రజలు ఆశీర్వదిస్తుంటే అసుయపరులు జీర్ణించుకోలేకపోతున్నారని, హుజురాబాద్ గడ్డపై దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఈ ప్రాంత ప్రజలు కోరుకున్న అతిపెద్ద మార్పు అని, రానున్న కాలంలో ప్రగతికి శుభసంకేతమని తెలంగాణ రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ పథకాన్ని ప్రారంబించేందుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు హజరైయ్యారు.



## పంటలకు సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు..

**పెండింగ్ కాల్వ పనులు పూర్తి చేయాలని మానేరు బ్రిడ్జి పై రైతుల ధర్నా..**

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త :** తంగళ్లపల్లి మండలం 11వ ప్యాకేజీ కింద ఎల్ ఎం 6,ఎల్ ఎం 4 కెనాల్ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తంగళ్లపల్లి మండల రైతులు మంగళ వారం ధర్నా చేపట్టారు. సిరి సిల్ల తంగళ్లపల్లి మానేరు వాగు బ్రిడ్జిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నాకు బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, నాయకులు మద్దతు పలికి ధర్నాలో పాల్గొన్నారు. ధర్నా చేస్తున్న రైతులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**విప్లవ నాయకుడి గడ్డపై విజ్ఞాన భానుడు ఉదయించేనా?**

# ప్రజల ఆకాంక్ష..!




- విద్యా విప్లవానికి పచ్చజెండా ఎప్పుడు ?
- విద్యాలయాల ఏర్పాటుకు అడుగులు పడేనా..?
- కోమన్‌పల్లి గ్రామంలో సిద్ధంగా 20 ఎకరాల ప్రభుత్వ భూమి
- విద్యాసంస్థల ఏర్పాటుకు అనుకూలతలు మెండు అడ్డంకులు సున్నా..
- బీర్‌పూర్ గడ్డపై విద్యా విప్లవం రావాలి..!
- ప్రజా ప్రతినిధుల చొరవను కోరుకుంటున్న ప్రజలు..

2లో

**బీర్ పూర్ ప్రభాత వార్త.** తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల అభివృద్ధి కేవలం మోలిక సదుపాయాలతోనే కాకుండా, ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుతోనే సాధ్యమవుతుంది. ఈ క్రమంలో జగిత్యాల జిల్లాలోని బీర్‌పూర్ మండలం ఇప్పుడు ఒక గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం ముందు ఉంచుతూ మండలంలో విద్యా విప్లవానికి అడుగులు పడాలని మండల ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. బీర్‌పూర్ మండల కేంద్రానికి సమీపంలోని కోమన్ పల్లి గ్రామ శివారులో అందుబాటులో ఉన్న సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని విద్యా సంస్థల ఏర్పాటుకు ఉపయోగించాలని మేధావులు, విద్యార్థి సంఘాలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక్కడ నవోదయ్య కేజిబివి పర్మినెంట్ విద్యాలయం లేదా ఒక కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు చేయాలని మండల ప్రజలు గళమెత్తు తున్నారు.

## స్మార్ట్ కాదది స్మోక్ సిటీ..!

**డంప్ కంపు**

**కరీంనగర్ డంప్ యార్డ్ సెగలు..!**

**మెడి వెస్ట్ ఇక్కడే ప్రజలు రోగాల పాలు**



16లో

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ నగరం పేరుకే స్మార్ట్ సిటీ.. కానీ ఆచరణలో మాత్రం స్మోక్ సిటీగా మారుతోందా అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.నగరంలో ఉన్న డంప్ యార్డు నుంచి వెలువడుతున్న విషపూరిత పొగతో ప్రజల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారాయనే చర్చ కొనసాగుతుంది. కళ్ళ ముందు తగలబడున్న డంప్ యార్డు పొగతో కరీంనగర్ ప్రజలు అస్తవ్యస్తం అవుతున్నా అధికారులు మాత్రం అంటీ ముట్టనట్టు వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఓ వైపు జనాలు డంప్ యార్డు హటావో అంటూ ధర్నాలు,రాస్తా రోకోలు చేస్తూ, కనబడిన అధికారులు, నాయకులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. మరోవైపు సంబంధిత అధికారులు మాత్రం ఆమ్యమ్యాల మత్తులో కాదేది కాసులకు అనర్హం అనే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ప్రజల ఆకాంక్ష..!

మొదటిపేజీ తరువాయి

### అనుకూలతలు మెండు.. అడ్డంకులు సున్నా!..

కోమన్ పల్లి గ్రామం అనుకూలమైన భౌగోళిక ప్రాంతం. ఈ భూమి వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైనది. విశాలమైన స్థలం ఉండటం వల్ల ఇక్కడ కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయం, కేజీబీవీ పాఠశాల (పర్మినెంట్ గా )ఏర్పాటు చేయడానికి అన్ని విధాలా అనుకూలంగా ఉంది. ఈ స్థలం ప్రభుత్వ పరిధిలోనే ఉండటంతో భూసేకరణ సమస్యలు కూడా ఉండవని స్థానికులు పేర్కొంటున్నారు. సాధారణంగా ఏదైనా పెద్ద విద్యా సంస్థ రావాలంటే భూసేకరణే ప్రధాన అడ్డంకిగా మారుతుంది. కానీ, బీర్‌పూర్ మండలంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. కోమన్ పల్లి వద్ద 20 ఎకరాల ప్రభుత్వ భూమి నిరుపయోగంగా ఉంది. ఇది విద్యా సంస్థల భవన నిర్మాణాలకు ఎంతో అనువైన ప్రాంతం.



### విద్యా సంస్థల ఏర్పాటు బీర్‌పూర్ మండలంలో ఎందుకు?

బీర్‌పూర్ మండలం నూతనంగా ఏర్పడిన చిన్న మండలం. సామాజికంగా, ఆర్థికంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న తరుణంలో, విద్యా వెనుకబాటుతనం. నూతనంగా ఏర్పడిన మండలం అవకాశాలు తక్కువగా ఉండటం అయినప్పటికీ ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నప్పటికీ, ఉన్నత చదువులకు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. వెళ్లలేని వారు చదువు మధ్యలో బందు చేసి వ్యవసాయం చేసుకుంటున్నారు. అందువలన ఇక్కడ ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు రావడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. స్థానిక ప్రతిభకు రెక్కలు వస్తాయి. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు చిన్నతనంలోనే సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా,నస్థానికంగానే నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ఆర్థికాభివృద్ధిలో, వెనుకబడిన ప్రాంతానికి వరం

నవోదయ , కేజీబీవీ లాంటి సంస్థలు వస్తే, దాని చుట్టూ అనుబంధంగా వందలాది కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది. హోటళ్లు, రవాణా, ఇతర చిన్న తరహా వ్యాపారాలు వృద్ధి చెంది మారుమూల పల్లెలైన కొల్వాయి , కోమన్ పెల్లి ,డొంకేశ్వరం రూపరేఖలే మారిపోతాయి.

### ప్రభుత్వ భూమి లభ్యత:

మండలంలో విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురి కాకముందే, దానిని ప్రజా ప్రయోజనార్థం విద్యా సంస్థల కోసం కేటాయించడం ప్రభుత్వానికి కూడా లాభదాయకం.

### ప్రభుత్వానికి మండల ప్రజల విన్నపం

బీర్‌పూర్ మండల ప్రజలు, మేధావులు, మరియు యువత గట్టిగా కోరుకుంటున్నది ఒక్కటే "మా భూమి ఉంది, మా ఆశయం ఉంది, కేవలం ప్రభుత్వ నిర్ణయం మాత్రమే బాకీ". ఈ స్థలంలో కేంద్ర విద్యాలయలు ఏర్పాటు చేస్తే జగిత్యాల జిల్లాలోనే బీర్‌పూర్ ఒక ప్రత్యేక విద్యా కేంద్రంగా అవతరిస్తుంది. "మా మండలంలోని కోమన్ పల్లి గ్రామంలో ఉన్న సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని నవోదయ, కేజీబీవీ విద్యాలయల కోసం కేటాయించాలనీ వేడుకుంటున్నారు. బీర్‌పూర్ మండల వాసుల చిరకాల కోరికను మన్నించి, జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, మరియు జగిత్యాల జిల్లా కలెక్టర్ , విద్యాశాఖ ఉన్నతాధికారులు కోమన్ పల్లి లోని ఈ 20 ఎకరాల స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, విద్యాలయాల ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టి, ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలి." అని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తే, జగిత్యాల జిల్లాలో నవోదయ పాఠశాల ఏర్పాటులో ఏర్పడిన స్థల సమస్య ప్రజా ప్రతినిధులకు తీరిపోవడం ఖాయం దానితో పాటు బీర్‌పూర్ గడ్డపై విద్యా కుసుమాలు త్వరలో వికసించడం ఖాయం.

### విద్యాసంస్థలకు ప్రభుత్వ భూమి అనుకూలంగా ఉంది



బీర్పూర్ మండలం చాలా వెనుకబడిన ప్రాంతం ఈ మండలంలో కేంద్ర విద్యాలయాలు ఏర్పాటు చేస్తే మారుమూల పల్లెల అభివృద్ధికి , విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన వారవుతారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూమి పరిశీలించి నవోదయ కేజీబీవీ విద్యాలయాల ఏర్పాటుకు చర్యలు చేపటగలరు.

అర్షకోట రాజగోపాల్ రావు. సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు..

### ఎన్నోసార్లు వినతి పత్రం ఇచ్చాం...



ఎస్సారెస్పీ ముంపు గ్రామాలుగా ఏర్పడిన గ్రామం మాది. మా గ్రామంలో దాదాపు 20 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. చాలా రోజుల నుండి ప్రభుత్వ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నాము. గతంలో కేజీబీవీ పాఠశాల కోసం రెవెన్యూ వారు భూమి కేటాయించారు. ఇంతవరకు నిర్మాణాలు చేపట్టలేదు.

సీపతి రమేష్ . కోమన్ పల్లి గ్రామ స్థానిక నాయకులు.

# సమగ్ర అభివృద్ధే లక్ష్యం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

తొలుత హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన రొంటాల సుహాసిని, వైస్ చైర్‌పర్సన్ గూడురి అంజలి, కౌన్సిలర్ల పదవిబాధ్యతల స్వీకరణ కార్యక్రమం మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా అట్టహాసంగా నిర్వహించారు. అంతకుముందు హుజురాబాద్ అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పొన్నం ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులతో కలిసి భారీ సంఖ్యలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై నినాదాలు చేస్తూ ర్యాలీగా వస్తూ, మాజీ రాజ్యసభ దివంగత నేత సింగాపూర్ రాజేశ్వర్‌రావు, జగజీవన్‌రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. పదవి బాధ్యతలు స్వీకరించిన చైర్‌పర్సన్ సుహాసిని, ఆమె పాలకవర్గ సభ్యులను మంత్రి పొన్నం ప్రభాకర్, మేడిపల్లి సత్యంలు ఆశీర్వదించారు. అనంతరం జరిగిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి హుజురాబాద్ ప్రాంతంతో తనకు మంచి సంబంధాలు కలిగి ఉన్నానని, ఈ ప్రాంత పెద్దన్నగా పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.

ఇప్పుడు అటు హుస్నా బాద్, ఇటు హుజురాబాద్‌ను రెండు కళ్లతో చూస్తూ రెండు ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి కరీంనగర్ పాత జిల్లాలో ఉన్నతమైన చరిత్ర ఉందని, కాంగ్రెస్ పార్టీ నుండి ఈ ప్రాంతంలో దిగ్గజ మహానుభావులు ఎన్నో సేవలు అందించారని ఆయన గుర్తు చేసారు. తాను పార్లమెంట్ సభ్యునిగా హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసానని ఆయన గుర్తు చేసారు. హుజురాబాద్ అబివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంపూర్ణంగా సహకరిస్తానని తనతో ఓ మాటగా ప్రత్యేకంగా చెప్పారని ఆయన ప్రజలకు వెల్లడించారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని, ఆ తదుపరి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జిల్లా డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపలి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రజల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, హుజురాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీదర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు సత్యం సహకారంతో ముందుకు సాగుతామని ఓడితల ప్రణవ్ ఆశాభావం వ్యక్తం చేసారు. పదవి బాధ్యతలు చేపట్టిన కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ(జావిద్), హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ సయ్యద్ మునబ్ అహ్మద్, ముప్పై మంది వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

### మున్సిపల్ అభివృద్ధికి.. మూడువందల కోట్లతో ప్రతిపాదనలు..

హుజురాబాద్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి 30వార్డుల పరిధిలో శాస్త్రీయంగా సమగ్ర అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించామని పట్టణ ప్రజల ఆకాంక్షల మేరకు 30వార్డులలో సంపూర్ణ మౌళిక వసతులు పేదలకు ఉపాధి అవకాశాలు తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ లైన్‌లు, గల్లీలో సీసీ కెమెరాల ఏర్పాటకు 300కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామని మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ అధేశాల మేరకు మార్చి 6వ తేది నుండి జూన్ 12వరకు 99రోజుల కార్యచరణ రూపొందించుకున్నామని చైర్‌పర్సన్ సుహాసిని వెల్లడించారు. పట్టణంలో పరిసరాల పరిశుభ్రత, నో డ్రగ్స్, సురక్షిత భద్రత, పెండింగ్ ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళ సంఘాల సభ్యులు ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత చూసుకోవాలని వ్యర్థ పదార్థాల సేకరణ, పాడైపోయిన టివి, ఫ్రిడ్జ్, వాషింగ్‌మిషన్‌లను రీసైక్లింగ్‌కు ఇవ్వాలని కోరారు. రేపు రానున్న వర్షకాలంలో ప్రతి వార్డులలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రతి పౌరుని బాధ్యతగా తీసుకోవాలన్నారు. భారతదేశ రాజదానిలో అక్కడ జీవించే పరిస్థితులు, వాతవారణ కాలుష్యంతో ప్రాణలకు ముప్పు ఏర్పాటుతుందని, ఆ పరిస్థితులు ఇక్కడ రాకుండా చూసుకోనే బాధ్యత పట్టణ ప్రజలందరిపై ఉందని చైర్‌పర్సన్ సుహాసిని విజ్ఞప్తి చేసారు. పట్టణంలోని ప్రజలందరూ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని పోలీస్ శాఖ, రవాణ శాఖ నిర్వహిస్తున్న భద్రత వారోత్సవాలతో ప్రమాదాలు తగ్గించుకోవాలని ఆమె కోరారు.

### పిల్లల భద్రత మనందరి బాధ్యత..

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎదుగుతున్న పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని, మత్తుపదార్థాలకు గంజాయికి, డ్రగ్స్‌కు దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ సంబందమైన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వ పాఠశాలలో రానున్న విద్యాసంవత్సరానికి విద్యార్థుల సంఖ్య పెంచాలని, సమాజంలో చదువుకున్న కుటుంబాలే అభివృద్ధిలో ఉన్నాయన్నారు. ఎదుగుతున్న పిల్లలకు ఆటలు, పాటలు, ఫిజికల్ ఆక్టివిటీ వారిలో పెంచాలని చైర్‌పర్సన్ సుహాసిని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తుందని సుహాసిని గుర్తు చేసారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ మహిళ శక్తి క్యాంటిన్‌లు, సొలార్ పవర్ ప్లాంట్‌లు, పెట్రోల్ బంకులు అందింస్తుందన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు ఉంచాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని కోరారు.

# ప్రభుత్వ పథకాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12న సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్, వైస్ చైర్మన్ లకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమంపై కలెక్టర్ చిత్రా మిశ్రా, కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు చేయడంలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమన్నారు. నూతనంగా ఎన్నికైన వారు సహా,ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజలకు లబ్ధి చేకూర్చే వివిధ పథకాలు, కార్యక్రమాలు, వాటి అమలు, లబ్ధి పొందే విధానంపై వివరించాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర,పై అవగాహన కల్పించాలని అన్నారు. 99 రోజుల ప్రజా పాలన కార్యాచరణ గురించి స్పష్టంగా తెలిపాలని, ఈ కార్యక్రమంలోని 10 అంశాలు వాటి ప్రాధాన్యతను వివరించాలని తెలిపారు. మహిళల,పిల్లల సంరక్షణ చట్టాలు, హెల్ప్ లైన్ నెంబర్లు, ఇందిరమ్మ ఇండ్లు, వాటి పురోగతి, గృహా లకు అందిస్తున్న ఉచిత విద్యుత్తు, విద్య, వైద్య శాఖల్లో అమలు చేస్తున్న నూతన విధానాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ డిడి నాగలేశ్వర్, డివైఎస్ఓ శ్రీనివాస్,హౌసింగ్ శాఖ పిడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు..

పెండింగ్ కాల్వ పనులు పూర్తి చేయాలని

మానేరు బ్రిడ్జి పై రైతుల ధర్నా..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త :** తంగళ్లపల్లి మండలం 11వ ప్యాకేజీ కింద ఎల్ ఎం 6,ఎల్ ఎం 4 కెనాల్ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తంగళ్లపల్లి మండల రైతులు మంగళవారం ధర్నా చేపట్టారు. సిరిసిల్ల తంగళ్లపల్లి మానేరు వాగు బ్రిడ్జిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నాకు బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,నాయకులు మద్దతు పలికి ధర్నాలో పాల్గొన్నారు.పోలీసులు ధర్నా చేస్తున్న రైతులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంధర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ తంగళ్లపల్లి 11వ ప్యాకేజీ రంగనాయక సాగర్ ద్వారా కెనాల్ నిర్మాణ పనులకు రూ. 3 కోట్లు నిధులు కేటాయించి పనులు చేపట్టకపోవడం పట్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. తంగళ్లపల్లి మండలంలో సుమారు 15 గ్రామాలకు నీరందించే కెనాల్ నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం కానీ,స్థానిక ఎమ్మెల్యే కెటిఆర్ కానీ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ కెనాల్ నిర్మాణం ద్వారా 10 వేల ఎకరాలకు సాగు నీరందుతుందని, అయినా కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు.దీనిపై కెటిఆర్ కూడా మోనం వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.నిధులు మంజూరైనా కూడా భూసేకరణ పనులు చేపట్టలేదని విరుచుకుపడ్డారు. రైతుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం,సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ నిర్లక్ష్యం చేయడంపై దుయ్యబట్టారు. కెనాల్ నిర్మాణం కోసం రైతులు దీక్షా చేస్తున్న పట్టించుకోవడం లేదని, రైతుల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, నాయకులు ఆసాని లింగా రెడ్డి, సంతోష్, వంశీ, వినయ్,కాలి చరణ్, కిషన్,రైతులు,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మహిళా విద్యకు మార్గదర్శకురాలు సావిత్రిబాయి పూలే

### బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మెన్ కొండి సతీష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా, సమాజ సంస్కర్తగా సావిత్రిబాయి పూలే చిరస్థాయిగా నిలిచిపోయారని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మెన్ కొండి సతీష్ కొనియాడారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో జరిగిన సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ, తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళా విద్యకు తొలి దీపం వెలిగించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. మహిళలు చదువుకున్నప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె నమ్మారని, దళితులు మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆమె విశేషకృషి చేశారని గుర్తు చేశారు. సమాజంలో ఉన్న కుల



వివక్ష, బాల్య వివాహాలు మరియు మహిళలపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా పోరాడారని, పుణెలో తొలి బాలికల పాఠశాలను నెలకొల్పి చరిత్ర సృష్టించారని వివరించారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోమటిపల్లి రాజేందర్, సదానందం, కొండి దిలీప్, ధనుంజయ్, ఆడిపు సుధాకర్, మిట్టపల్లి శ్రీనివాస్, మాదాసు కృష్ణ శ్రీధర్, అభిలాష్, తరుణ్, రూపేష్ కుమార్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఇటీవల ముగ్గురు రోగులకు క్లిష్టమైన సర్జరీలను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. బొంపల్లికి చెందిన 30 ఏళ్ల మహిళకు గాల్ బ్లాడర్ నెక్ స్టోన్ సమస్య ఉండగా, మంచిర్యాలకు చెందిన 40 ఏళ్ల వ్యక్తికి గాల్ బ్లాడర్ స్టోన్ మరియు ఇన్ఫెక్షన్ ఉండటంతో, వారిద్దరికీ లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ శస్త్రచికిత్స చేశారు. అలాగే పెద్దపల్లికి చెందిన 33 ఏళ్ల మహిళకు గర్భాశయ సంబంధిత ఎండోమెట్రియోసిస్ సమస్య ఉండటంతో, చెడిపోయిన భాగాన్ని లాప్రోస్కోపిక్ పద్ధతిలో తొలగించారు. ఈ శస్త్రచికిత్సలలో లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ రామమం, డాక్టర్ భవానిలతో కూడిన బృందం పాల్గొంది. శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.



ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లా డుతూ, ప్రజలు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నవజాత శిశు కేంద్రం, 2 డి ఎకో, లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరా లజీ మరియు రూట్ కెనాల్ వంటి అత్యాధునిక సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు ఉచితమని, ఎవ్వ రికీ ఎటువంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలందించడమే తమ లక్ష్యమని, శానిటేషన్, వాష్‌రూమ్ శుభ్రత లేదా సిబ్బంది ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, వెంటనే నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్.ఎమ్.ఓ లేదా నేరుగా తనను సంప్రదించాలని కోరారు. ఫిర్యాదులను కంప్లైంట్ బాక్సులో కూడా వేయవచ్చని, సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు.

# సావిత్రిబాయి పూలే సేవలు స్ఫూర్తిదాయకం

### సింగరేణి కార్యాలయంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే సేవలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పలువురు అభిప్రాయపడ్డారు. ఆమె వర్ధంతి సందర్భంగా సింగరేణి వెనుకబడిన వర్గాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రామగుండం ప్రాంతం ఒకటి కార్యాలయ సముదాయంలోని ప్రధానాధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధానాధికారికి ప్రత్యేక సహాయకుడు కె. చంద్రశేఖర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతీయ సమాజంలో మార్పుకు దారితీసిన సంఘ సంస్కర్తగా, ఉపాధ్యాయినిగా, రచయిత్రిగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.



కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన మహనీయురాలిగా ఆమె నిలిచారని, నిమ్న వర్గాల విద్యా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన ఆమె ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆర్థిక విభాగ ఉప ప్రధానాధికారి ధనలక్ష్మి, సిబ్బంది విభాగాధికారి రవీందర్ రెడ్డి, లెక్కల విభాగ అధికారి మోహన్ రావు, వెనుకబడిన వర్గాల ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి వి. దేవచారి, కార్యదర్శి పల్లె అంజయ్యతో పాటు అధికారులు సౌమ్య, రాజన్న, వేణు, శ్రావణ్ కుమార్, హనుమంతరావు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలి

### సర్పంచ్ గద్దల రాజశేఖర్

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగిస్తామని కాసులపల్లి గ్రామ సర్పంచ్ గద్దల రాజశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం కాసులపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గ్రామసభలో నూతన పాలకవర్గంతో కలిసి ప్రజల సమస్యలను సర్పంచ్ గద్దల రాజశేఖర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మంచినీటి సమస్య, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అలాగే రోడ్ల వెడల్పు, వీధిలైట్ల ఏర్పాటు, పింఛన్ల పంపిణీ, ఉపాధి హామీ పథకం పనులను పారదర్శకంగా పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, సెక్రటరీ, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

రామగిరి ప్రభాతవార్త:విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రజ్ఞ ఫౌండేషన్ ట్రస్ట్ కర్నే నర్సయ్య అన్నారు. మంగళవారం రామగిరి మండలం నాగె పల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువులో ప్రతిభ కనబరిచిన ఎనిమిది మంది విద్యార్థులకు ప్రజ్ఞ ఫౌండేషన్ ట్రస్ట్ నరసయ్య ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు ఉపకార వేతనం(స్కాలర్షిప్ )అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు తీసుకోవాలని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.. విద్యార్థుల జీవితాల్లో వెలుగులను నింపే ఉపాధ్యాయులను అభినందించారు. మండల విద్యాధికారి కొమురయ్య, సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ హాజరై విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఈ. హైమావతి ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజ్ఞ ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# ఎండపల్లి స్టేజి వద్ద రోడ్డు ప్రమాదం

### -వ్యక్తికి తీవ్ర గాయాలు

ఎండపల్లి ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని ఎండపల్లి స్టేజి సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పాతగూడూరు గ్రామానికి చెందిన కోడిపెల్లి లింగయ్య (50), తండ్రి రామయ్య, పాతగూడూరు గ్రామం నుంచి కొత్తపేట వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో లింగయ్య రోడ్డుపై పడిపోయి తలకు మరియు కన్నుకు గాయాలు పొందినట్లు సమాచారం. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. లింగయ్య ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ద్విచక్ర వాహనం ఢీ కొట్టి వ్యక్తి మృతి

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో ద్విచక్ర వాహనం గుద్దడంతో కొలపురి శ్రీనివాస్ మృతి కొలపురి రమేష్ తండ్రి చంద్రయ్య గుంపుల అను వ్యక్తికి ఇద్దరు అన్నలు కలరు పెద్దన్న కోలాపురి శ్రీనివాస్ 38 అను వ్యక్తి కి పుట్టుకతోనే రెండు కాళ్లు పనిచేయవు 8 మార్చ్ 2026 రోజున గుంపుల లోని రాత్రి ఏడు సమయములో ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో పెళ్లి ఫంక్షన్ కి వెళ్లి గుంపుల గ్రామానికి రోడ్డుపై దేకుతూ వస్తుండగా గుంపుల గ్రామానికి చెందిన శ్రీపతి బిక్షపతి అను వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా తన ద్విచక్ర వాహనాన్ని నడిపి తన అన్న శ్రీనివాస్ ను ఢీకొట్టడంతో వీపు భాగంలో మరియు కాళ్లకు చేతులకు రక్త గాయాలు అయినవి వెంటనే ప్రథమ చికిత్స గురించి జమ్మికుంటలోని ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించి మర్నాడు వేరే హాస్పిటల్ తీసుకెళ్తామని ఇంటికి తీసుకువచ్చామని 10 మార్చి 2026 మంగళవారం ఉదయం 10 సమయంలో హాస్పిటల్ కి వెళ్దామని లేపగా అప్పటికే చనిపోయినాడు అని పొత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

సారంగాపూర్ ప్రభాత వార్త:



సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు పవన్ తేజ ఇటీవల బావిలో పడి మరణించగా మంగళవారం వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. ఆయన తో పాటు మాజీ జడ్పీటీసీ సభ్యురాలు సరళ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాంచంద్రా రెడ్డి, నాయకులు మోత్కూరి ప్రసాద్, ఎండీ ఇబ్రహీం, ఆకుల రాజిరెడ్డి, చేకూట శేఖర్, ఆనంద్ రెడ్డి మల్లికార్జున్, కర్నె నరసింహ రెడ్డి, అసాది హరీష్, బేర మహేష్, బాస మల్లన్న, మహిపాల్ రెడ్డి, బుర్ర సతీష్, ఎరుకొండ రాజన్న, రంగు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# మస్కట్‌లో యువకుడి మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:




ముస్తాబాద్ మండలం బట్టు వాని తండాకు చెందిన రాగం ప్రశాంత్ (28)రెండు సంవత్సరాల క్రితం ఉపాధి కోసం మస్కట్ వెళ్ళాడు. శనివారం రోజు గుండె పోటు రావడముతో అక్కడే మృతి చెందగా సోమవారం అతని సోదరుడు స్వదేశములో వున్న కుటుంబసభ్యులకు తెలిపాడు. దీంతో గ్రామములో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృత దేహాన్ని స్వగ్రామానికి తెప్పించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ప్రారంభమైన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలంలోని మాచాపూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం రోజున అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ బ్రహ్మోత్సవాలకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు. నూతన ఉత్సవ మూర్తులకు జలాధివాసం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రెండవ రోజు యాగశాల ప్రవేశం జరగనుండగా, మూడవ రోజు నిత్య హోమం, మహా పూర్ణాహుతి, ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, బలి హరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాచాపూర్ గ్రామానికి చెందిన పెట్టేరి రాజశేఖర్ – వైష్ణవి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించగా, కుటుంబంపై దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని గ్రామస్తులు ఆకాంక్షి ంచారు.

## గోవిందారం పాఠశాల విద్యార్థుల వనభోజనాలు

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని గోవిందారంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు మంగళవారం రోజున గ్రామ శివారులోని మామిడి తోటలో వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి మధ్యలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిల్లలు ఆటలు, పాటలతో ఉల్లాసంగా గడుపగా, స్నేహితులతో కలిసి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ విద్యార్థులు మంచి అనుభూతిని పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రకృతి పరిరక్షణ, పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. వనభోజనాల ద్వారా పిల్లల్లో స్నేహభావం, ఐక్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాల మధుసూదన్ రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకటరమణ, గ్రామ సర్పంచ్ పుల్లూరి ఉమారాణి దేవయ్య, ఏఏపీసీ చైర్పన్ పేట లావణ్య నారాయణ, ఉప సర్పంచ్ బింగి స్వామి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్య పనుల పర్యవేక్షసమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం 14వ వార్డులో చేపట్టిన పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి సమీండ్ల వాణి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులోని రహదారులు, కాలువలు మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే చేపడుతున్న పనులను పరిశీలించారు. ఒకసారి ఒక పని చేపడితే పూర్తి స్థాయిలో పూర్తి చేయాలని పారిశుధ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద చెత్తను బయట పడేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్తను తడి మరియు పొడిగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు మాత్రమే ఇవ్వాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. 14 వ వార్డు కౌన్సిలర్ బొల్లారపు స్వప్న గిరిధర్, శానిటరీ ఇన్స్పెక్టర్ లత, రాము, ఈ ఇ శ్రీకాంత్, వార్డు అధికారి ప్రణయ్, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులను చితకబాదిన ఉపాధ్యాయురాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యాయురాలు చితకబాదిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పాఠశాలల్లో విద్యార్థులు అల్లరి చేస్తుంటే నచ్చజెప్పి వారికి బుద్ధి చెప్పే ఉపాధ్యాయురాలు విద్యార్థులపై విచక్షణ రహితంగా కట్టెతో గాయపరిచింది. బాధిత విద్యార్థి తల్లి సంజన వివరాల ప్రకారం పట్టణంలోని వివేకానంద రోడ్డు కాలనీకి చెందిన మచ్చ శ్రీకాంత్, సంజన దంపతుల కుమారుడు సాత్విక్ స్థానిక గౌతమ్ హైస్కూల్లో 5వ తరగతి చదువుతున్నాడు. మధ్యాహ్నం పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన సాత్విక్ తరగతి గదిలో ఇద్దరు విద్యార్థులు తనను ఆకారణంగా వేధిస్తున్నారని పాఠశాలకు వెళ్లనని మారాం చేశాడు. దీంతో తల్లి కుమారుడిని వెంట బెట్టుకొని పాఠశాలకు వెళ్లి పాఠశాల ప్రిన్సిపల్కు కంప్లయింట్ చేసింది. తర్వాత విద్యార్థులు తరగతి గదిలో అల్లరి చేయడంతో ఉపాధ్యాయురాలు ముగ్గురిని మందలించి బెత్తంతో విద్యార్థులను చితక బాదింది. ఇంటికి చేరుకున్న సాత్విక్ తల్లికి చెప్పడంతో స్కూల్ యూనిఫాంను విప్పి చూడగా ఒంటినిండా గాయాలు ఉండడంతో విస్తుపోయింది. వెంటనే పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపల్ను నిలదీసింది. తన కుమారుడిని అకారణంగా కొట్టిన ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలని, పోలీసులకు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు సంజన తెలిపింది. కాగా ఉపాధ్యాయురాలు చేతిలో దెబ్బలు తిన్న ఇద్దరు విద్యార్థులకు స్వల్పంగా గాయాలైనట్లు తెలిసింది. కాగా ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపల్ గోపిని వివరణ కోరగా విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

### మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం 47వ వార్డులో పట్టణంలోని అతి పెద్ద నాలా అయిన గంజ్ నాలాలో జరుగుతున్న సిల్ట్ తొలగింపు పనులను పర్యవేక్షి ంచిన మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో రాబోవు వర్షాకాలంలో నీరు నిల్వ కాకుండా ఉండేందుకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు నాలాల శుభ్రత పనులను ప్రత్యేకంగా చేపట్టినట్లు తెలిపారు. గంజ్ నాలాలో పేరుకుపోయిన సిల్ట్ను పూర్తిగా తొలగించి నీటి ప్రవాహం సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అలాగే పట్టణ ప్రజలు మురికి కాలువలలో మరియు బహిరంగ ప్రదేశములలో చెత్త వేయవద్దని, అవే తిరిగి మురికి కాలువలలో కలుస్తూ అంతరాయం కలిగిస్తున్నాయని కావున ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమములో ప్రజలు భాగస్వాములు అయి విజయవంతం చేయాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా, శానిటరీ ఇన్స్పెక్టర్ లత, రాము, ఎ ఇ అనిల్, ఈ ఇ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్ హుస్సేన్ మరియు స్థానిక ప్రజలు అందరూ పాల్గొన్నారు.







## పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త :



పదో తరగతి చదువుతున్న విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ అన్నారు. మంగళవారం భీమారం మండలంలోని జడ్పీహెచ్ఎస్ వెంకటరావుపేట, భీమారం పాఠశాలల్లో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) మధుసూదన్ రెడ్డితో కలిసి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్లు కనుగంటి శ్రీనివాస్, బొమ్మెన ప్రశాంత్, చెక్కపల్లి స్వాతి సంజీవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, అశోక్, స్థానిక నాయకులు కొత్తపెల్లి అజయ్, ఎండి సయ్యద్ అమీర్, చెక్కపల్లి శంకర్, చెక్కపల్లి రఘు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

### పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

### జువ్వాడి బ్రదర్స్

కోరుట్ల, ప్రభాతవార్త :

అన్ని వర్గాల ప్రజల కోసం కులమతాలకతీతంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు అన్నారు. కోరుట్ల పట్టణ కింగ్స్ గార్డెన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్ ఉల్ అహ్మద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు



# ఉద్యానవనాలను శుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండేందుకు చర్యలు

**ప్రగతి ప్రణాళిక ,ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్. హరిత**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి10, ప్రభాతవార్త:





ఉద్యానవనాలను సందర్శించే వారికి ఆహ్లాదకరమైన వాతవరణాన్ని కల్పించేలా పర్యావరణాన్ని రక్షించేల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ జిల్లా కేంద్రంలోని పిల్లల ఉద్యానవనంలో పురపాలక సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏం డేవిడ్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎం డి అహ్మద్, కౌన్సిలర్ల తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతు ఉద్యానవనాలని సందర్శించే వారికి ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశంలో పడేయకుండ చెత్త కుండీలో వేయాలన్నారు. ఉద్యానవనంలో మొక్కలు, గడ్డి, ఏండి పోకుండ ప్రతిరోజు నీరందించాలని నిర్వహకులకు సూచించారు. ఉద్యానవనం పరిసరాలను పరిశుభ్రంగ ఉండేలా మున్సిపల్ పాలకవర్గం దృష్టి సారించాలన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులు ప్రతి రోజు చేపట్టాలన్నారు. చెత్తను తొలగించాలన్నారు. దోమల వ్యాప్తి చెందకుండ మందులు స్ప్రే చేయాలన్నారు. పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ,స్వచ్చత పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పట్టణాన్ని పరి శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాద్యత అని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి పట్టణాన్ని అభివృద్ధితో పాటు సుందర వనంగా తీర్చి దిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గజానంద్ కౌన్సిలర్లు వినోద్, స్వప్న రాణి,కృష్ణమ్మ, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు శనిగరపు మల్లేశం,

రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నూరి బాబు

జిల్లా కలెక్టర్‌కు వినతి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పెద్దపల్లి జిల్లా బృందం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అంద జేసింది. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు శనిగరపు మల్లేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నూరి బాబు మాట్లాడుతూ ప్రభుత్వం నెరవేర్చాల్సిన పలు డిమాండ్లను స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి అర్హులైన కుటుంబానికి మూడు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చి పూర్తి హక్కులు కల్పించాలని కోరారు. విద్యా హక్కు చట్టం ప్రకారం కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం ఉచిత విద్యను అమలు చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ శాఖకు 15 వేల కోట్ల నిధులు కేటాయించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో వైకుంఠధామాలు, కబరస్థానాల పేరుతో దళితుల నుంచి సేకరించిన అసైన్డ్ భూములను తిరిగి వారికి అప్పగించాలని వారు కోరారు. పారిశుధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి 20 వేల వేతనం అందించాలని, తోళ్ల పరిశ్రమల శాఖకు 10 వేల కోట్ల నిధులు కేటాయించి మాదిగ యువతకు ఉపాధి కల్పించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పెద్దపల్లి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్‌లో ప్లాస్టిక్ డ్రమ్ముల మిస్టరీ

గౌతమినగర్‌లో స్థానికుల చేతికి చిక్కిన లారీలు!

**ఎన్టీపీసీ,ప్రభతవార్త:**రామగుండం ఎరువుల కర్మాగారం పరిధిలో ప్లాస్టిక్ డ్రమ్ముల తరలింపుపై అనుమానాలు వ్యక్తమవుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. కర్మాగారానికి చెందిన ప్లాస్టిక్ డ్రమ్ములను తరలిస్తున్న వాహనం గౌతమినగర్ ప్రాంతంలో వాటిని డంప్ చేస్తున్న సమయంలో స్థానికులు గమనించి అడ్డుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం ప్రకారం, ఆర్ఎఫ్‌సిఎల్ స్టోర్‌కు చెందిన వాహనంలో ప్లాస్టిక్ డ్రమ్ములను తరలిస్తున్న సమయంలో లారీలో ఉన్న డ్రమ్ముల సంఖ్య ఇండెంట్‌లో పేర్కొన్న దానికంటే ఎక్కువగా ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. దీంతో డ్రమ్ముల తరలింపులో అక్రమాలు జరిగాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.స్థానికుల ఆరోపణల ప్రకారం, ఆర్ఎఫ్‌సిఎల్ సెక్యూరిటీ సిబ్బంది మరియు స్టోర్ సిబ్బంది సహకారంతోనే ఇండెంట్‌కు మించిన సంఖ్యలో ప్లాస్టిక్ డ్రమ్ములు తరలిస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకునే సరికి ఆర్ఎఫ్‌సిఎల్ సెక్యూరిటీ సిబ్బంది అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. ప్రస్తుతం పోలీసులు ఘటనపై వివరాలు సేకరిస్తూ దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.ఈ ఘటనపై ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులు స్పందించాల్సి ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఓదెల,ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామం లో మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 99 కార్యక్రమంలో భాగంగా పనులను పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ బిల్డింగు, శానిటేషన్ మొదలగు గ్రామంలో వివిధ పనులను పరిశీలించారు ప్రజా పాలల్లో భాగంగా గ్రామంలో శానిటేషన్ పై అధికారులు పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించి ప్రతి వాడలో రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్త చెదరని తొలగించి మురికి కాలువలను శుభ్రం చేయాలని ప్రజల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత పైనే ఆధారపడి ఉంటుందని శాలిటేషన్ పై అధికారులు పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు పాలకవర్గానికి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి అనిల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య పాలకవర్గ సభ్యులు మాజీ సర్పంచులు గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# 99 రోజుల కార్యాచరణపై ప్రజా ప్రతినిధులకు అవగాహన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్థానిక ప్రజా ప్రతినిధులకు 99 రోజుల కార్యాచరణపై అవగాహన కల్పించాలని సీఎస్ రామకృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన వివిధ జిల్లాల కలెక్టర్లతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇందులో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ పాల్గొన్నారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు చేపట్టనున్న ఈ ప్రణాళికలో భాగంగా, మార్చి 12న జిల్లా స్థాయిలో సర్పంచులు, మున్సిపల్ చైర్ పర్సన్లు, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం ఇదేనని, ఇందులో వారి భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యాచరణ 10 ప్రధాన అంశాలతో జరుగుతుందని, వీటిపై ప్రజా ప్రతినిధులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సీఎస్ సూచించారు. శిక్షణ కోసం తెలుగులో మెటీరియల్ పంపామని, ప్రతి శాఖ నుంచి నిపుణులు వచ్చి ప్రభుత్వ లక్ష్యాలను వివరించాలని ఆదేశించారు.



# పురపాలక సంఘం చైర్మన్‌కి ఘన సన్మానం

రాయికల్ ప్రభాతవార్త:



వందేమాతరం యూత్ రాయికల్ ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ ను మరియు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మరియు యువత మంచి సేవల కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ,రాకేష్ నాయక్,పురె శ్రీధర్, ప్రెస్ క్లబ్ జెఏసి అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ నాయకులు మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, తోపారపు సురేష్, కునారపు భూమేష్, యూత్ సభ్యులు లింగంపెల్లి శంకర్,చింతకుంట రాజేష్ , చిలుక సత్యానంద్ ,బద్దిన పెల్లి ప్రశాంత్,కుంచాలు ప్రవీణ్ ఆడేపు మనోజ్ భిమానాతి రాజు,మిట్టపల్లి శ్రీనాథ్,వాసాలరాంప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి గుడి వద్ద చలవ పందిరి

**జూలపల్లి,ప్రభాతవార్త:**జూలపల్లి మండల కేంద్రంలోని ఊర పోచమ్మ గుడి వద్ద గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ పాటకుల అనూష సమక్షంలో ఉగాది పండుగ సందర్భంగా అన్ని కుల బంధువులు పోచమ్మ తల్లికి బోనాలతో మొక్కులు తీర్చుకొనుటకు గుడి దగ్గరకు వచ్చే ఆనవాయితీ ఉన్నందున ఎండాకాలం ఎండలు ఎక్కువ ఉన్నందున గుడి ఆవరణలో చలవ పందిరి వేయించడం జరిగింది.కావున భక్తులు ఎవరికి ఎప్పుడూ వీలు అయితే అప్పుడే అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించుకోగలరు.

# క్షణికావేశంలో గడ్డి మందు తాగి యువకుడు మృతి



**మేడిపల్లి, ప్రభాతావార్త :** మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు క్షణికావేశంలో గడ్డి మందు తాగి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామానికి చెందిన తాలుక రాకేష్ (29) మద్యానికి బానిస కాగా, ఈ నెల 23వ తేదీన మధ్యాహ్నాం సుమారు 2.30 గంటల సమయంలో మద్యం మత్తులో ఇంటికి వెళ్లిన రాకేష్, మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని తన తండ్రిని అడిగాడు. అయితే తండ్రి డబ్బులు ఇవ్వకపోవడంతో క్షణికావేశానికి లోనై ఇంట్లో పొలంలో వాడేందుకు తెచ్చి ఉంచిన పరాక్వాట్ గడ్డి మందును తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు రాకేష్‌ను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ఏపెక్స్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ రాకేష్ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు మృతుడి తండ్రి తాలుకా రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ఎం.డి. సలీముద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# మూడపల్లి గ్రామ శివారులో ప్రమాదం

చందుర్తి ప్రభాతవార్త

ఎదురుగా వస్తున్న కుక్కనుతప్పించబోయిన పక్కనే కల్వర్టును డీ కొట్టి కారు కల్వర్టు కింద పడి పడింది, ఈ సంఘటనలో కారులోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్‌కావడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు ప్రాణపాయ స్థితినుంచి బయట పడ్డారు. ఈ సంఘటన చందుర్తిమండలం మూడపల్లి గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ...వివరాల్లోకి నిజామాబాద్‌జిల్లా ఆర్మూర్ పట్టణానికి చెందిన నలుగురు యువకులుమంగళవారం తెల్లవారుజామున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవారాజన్న ఆలయానికి బయలు దేరారు. మార్గమధ్యలో చందుర్తిమండలం మూడపల్లి గ్రామ శివారులోని ఓ మూలమలుపు వద్ద కుక్క ఏదురుగా ల్డడం రావడంతో కుక్క తప్పించి క్రమంలో కారు అదుపుతప్పి కల్వర్లును ఢీ కొట్టి కల్వర్టు కింద పడిపోయింది. ఈక్రమంలోనేకారులో గల ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో కారులో ఉన్న రాజేష్, కొలిపాక సురేష్, సాతుబండ కల్యాణ్, గట్టు గోపాల్ అనేనలుగురు ప్రాణాలతో బయట పడ్డారు. కాగా కల్వర్టు కింద పడ్డ కారుజేసీబీ సహాయంతో పైకి తీశారు. కాగా ఈ సంఘటనలో కారుముందు భాగం నుజ్జునుజ్జైంది. కాగా ఈ సంఘటనపై చందుర్తిపోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## సిపీఎస్ రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదు

### సిపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ

### ఘనంగా జరిగిన సిపీఎస్ ఉద్యమ సన్నాహక సమావేశం

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త** సిపీఎస్ రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదని సిపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఐ ఎం ఏ హాల్ వేదికగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టి ఎస్ సి పి ఎస్ ఇ యు )ఆధ్వర్యంలో నిర్వహించిన "సిపీఎస్ ఉద్యమ సన్నాహక సమావేశం" జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన టి ఎస్ సి పి ఎస్ ఇ యు రాష్ట్ర అధ్యక్షులు జి. స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ, సిపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల సామాజిక భద్రత గాలిలో దీపంలా మారిందని ధ్వజమెత్తారు. ఉద్యోగుల కష్టార్జితాన్ని రిస్క్‌తో కూడిన షేర్ మార్కెట్లలో పెట్టుబడిగా పెట్టి, రిటైర్మెంట్ తర్వాత వారిని రోడ్డున పడేయడం దారుణమని మండిపడ్డారు. సిపీఎస్ ఉద్యోగులందరు ఏకం కావాలని, సభ్యత్వ నమోదు ఆరంభించామన్నారు. జిల్లాలో ప్రతి సి.పి.ఎస్ ఉద్యోగి సంఘంలో సభ్యత్వం పొంది, వ్యవస్థను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్ ) అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రధాన




కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ మాట్లాడుతూ, సిపీఎస్ ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత అటు సర్వీస్ పెన్షన్ లేకపోవడం, ఇటు వైద్య సదుపాయం కోసం (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్) వర్తించకపోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి జిల్లాలోని విద్య, రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ తదితర అన్ని విభాగాలకు చెందిన వందలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలివచ్చారు.అనంతరం జిల్లా అధ్యక్షులు సంజీవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ కోశాధికారి లక్ష్మీ నారాయణ గారిని కమిటీ ను ఎన్నుకున్నారు. సిపీఎస్ రద్దు కోరుతూ అందరూ ముక్తకంఠంతో నినదించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డా. బాబు మాట్లాడుతూ, పాత పెన్షన్ సాధన కోసం చేసే ఏ పోరాటానికైనా తాము సిద్ధమన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నిసర్ ఆహ్మద్, రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ అసత్య ప్రచారాలు మానుకోవాలి.

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ..



**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ కేటీఆర్ కాంగ్రెస్ నాయకుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతిసె విదంగా మాట్లాడితే సాహించేది లేదు అని అన్నారు.ప్రజా పాలనను చూసి కేటీఆర్ కండ్లు మండుతున్నాయి అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై కేటీఆర్ ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు.అబద్ధపు మాటలు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. రైతులను ఆగం జేసీ రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమలు చేశామంటూ చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. నియోజకవర్గ ఎంఎల్ఏ గా రైతులకు అండగా ఉండే పరిస్థితి లేదు అని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని అన్నారు. అనంతరం ఇందిరమ్మ కాలనీ సర్పంచ్ గడ్డం రచన మాట్లాడుతూ మేము బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు సోమవారం సభలో ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడడం హాస్యాస్పదం అని అన్నారు. కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలం పార్టీ మారే ప్రసక్తే లేదు అని స్పష్టం చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి, టోనీ ల సహాయసహకారంతో సర్పంచ్ గా గెలిచి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నాం అని అన్నారు.ఈ పాత్రికేయ సమావేశం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,సర్పంచ్ లు గడ్డం రచన,గాథగొని సాగర్ గౌడ్,రెడ్డి మల్ల సదానందం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎట్టి రెడ్డి శ్రీనివాస్,ఆరేపల్లి బాలు నాయకులు లింగాల భూపతి,బైరినేని రాము, మునిగిల రాజు, గడ్డంచోటు,ఉపసర్పంచ్ యాస సందీప్,గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరా నగర్ గ్రామ పంచాయతీ పాలక వర్గం,మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా టీఎన్జీఓల సంఘం తరఫున జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు , ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరినీ ఘనంగా సన్మానించి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వారి సంక్షేమానికి టీఎన్జీవో సంఘం చేస్తున్న కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత, వారి హక్కుల పరిరక్షణ,మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వివరిస్తూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారని మహిళా ఉద్యోగులందరిని ప్రోత్సహిస్తూ వారి ప్రయోజనాల కోసం టీఎన్జీవో సంఘం ఎల్లప్పుడు పాటుపడుతుందని, రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ గారు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని గార్ల ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించ బడతాయని తెలుపుతూ, కార్యక్రమానికి విచ్చేసిన మహిళా ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెసా



జిల్లా అధ్యక్షులు యం.డి.వకీల్, విజయలలిత, టీఎన్జీవో జిల్లా నాయకులు మహమూద్, సాహెబ్ బాబు, రవిచంద్ర, రాజేశం, సుగుణాకర్, శ్రీనివాస్, మమత, శ్రావణి, ఇంద్రజ, విజయలక్ష్మి, రాజశ్రీ, శైలజ, ఈడిఎం.మమత, సృజన్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు చంద్రయ్య, అరుణ, నారాయణ, ముజాహిద్ ఖాన్, మహిళా ఉద్యోగులు ఆమని, పద్మ, లలిత, అపర్ణ, కళ్యాణి, కవిత, ప్రియదర్శిని, జయసుధ, శ్రావణి, పద్మావతి, శ్రీలక్ష్మి, శైని మాత్యు, భాగ్య లక్ష్మి, లావణ్య, లత, నీలిమ, అనురాధ, కళావతి, సురేఖ, గంగాజమున, అనిత, రాజశ్రీ, రమాదేవి, దామిని, రుక్మిణి, అనూష, స్వప్న, సరిత, పద్మావతి, స్నేహలత, మమత, షౌకతున్నిసా, సుమీరా పర్వీన్, నాదీమా, రాజమ్మ, సుజాత, సబా, ఉద్యోగులు పాల్గొన్నారు

## గౌడన్నల సంక్షేమం కోసం కృషి చేయాలి.

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త** గౌడ సంఘ సభ్యుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిదురు గోవర్ధన్ గౌడ్,బుర్ర నారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. మండలము లోని జంగం రెడ్డిపల్లె శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి ఫంక్షన్ హాల్‌లో మండల కన్వీనర్ గజ్జెల రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన గౌడ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమములో పాల్గొన్న వారిని గౌడ సభ్యులు ఘనంగా సన్మానించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలనతో సమావేశం ఆరంభించారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులను సంఘ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగి రాజకీయ,సామాజిక రంగాలలో అభివృద్ధి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల విజయ్,ఓల్లాల రజిత వెంకటేష్,జిల్లా కోశాధికారి మూషణం తిరుపతి గౌడ్, అంజయ్య గౌడ్,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,నాయకులు జితేందర్ గౌడ్, వెంకన్న,బాల గౌడ్,నరేష్,పుష్పలత, రవీందర్ గౌడ్, ముత్యం అమర్ గౌడ్,కొయ్యడ భాస్కర్,దొడ్ల దేవేందర్ గౌడ్,బండారి శ్రీనివాస్ గౌడ్,నాయిని తిరుపతి గౌడ్,ముంజ భాస్కర్,గుండ రవి,కొమిరె లక్ష్మణ్ గౌడ్,నారాయణ,నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్,నాయిని రమేష్ గౌడ్,మండల గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

### కళ్యాణంలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు



**మెట్ పల్లి, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలోని శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం వార్షికోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం పూట స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు జరిపి హోమము నిర్వహించి స్వామివారి ఉత్సవమూర్తులను సన్నాయి మేళాలతో పల్లకిలో హనుమాన్ దేవాలయం నుండి రామాలయం వరకు ఊరేగింపు చేసి ఎదుర్కోలు కార్యక్రమం జరిపారు.ఆలయంలో వేదమంత్రాలతో అర్చకులు కళ్యాణాన్ని కమనీయంగా జరిపించారు. ఆలయ అర్చకులు వెంకటేష్ మాధవాచార్యులు వేదమంత్రాలతో భాజా భజన్త్రిల మధ్య కళ్యాణాన్ని జరిపారు. గ్రామానికి చెందిన ఇల్లెందుల కృష్ణమాచారి ప్రతి సంవత్సరం పూస్తే మట్టలను అందజేశారు. ఆత్మకూర్ రామ లచ్చపేట్ కండ్రికర్ల వెల్లుల్ల చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారికి మొక్కలు చెల్లించుకున్నారు.అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గ్రామ ప్రతి కమిటీ తదితరులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎం ఎల్ ఎ సంజయ్ కుమార్.

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..:**



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ మంగళవారం రోజ నామా ఐతిమాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫజల్ బేగ్ నివావిసంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫజల్ బేగ్ ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ మరియు హరి చరణ్ రావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమాత్ఎఇస్లామీ హింద్ జగిత్యాల స్థానిక అమీరుగా ఉన్న మహ్మద్ షోయబ్ ఉల్ హక్ తాలిబ్ ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ మరియు ఇతరులకు రంజాన్ మాసం మహత్తం గురించి ఒక పుస్తికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అందరికీ పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ షోయబ్ ఉల్ హక్ తాలిబ్ (అమీర్, జమాత్ఎఇస్లామీ హింద్ జగిత్యాల), హరి చరణ్ రావు, దామోదర్ రావు, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

ప్రతి ప్రభుత్వ కార్యాలయం నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం స్వచ్ఛత .. పరిశుభ్రత కార్యక్రమాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లోని వివిధ గదుల్లో ఉన్న ఫర్నిచర్, ఫైల్స్, రికార్డులు, సామగ్రి ని కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా శాఖ కార్యాలయం, మండలాల్లోని కార్యాలయాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయంలోని ఫైళ్లు, రిజిస్టర్లు స్టోర్ రూమ్



లా సిద్ధం చేయాలని, నిబంధనల ప్రకారం భద్రపరచాలని స్పష్టం చేశారు. అనవసరమైనవి తొలగించాలని సూచించారు. కార్యాలయం ఆవరణలోని నిరుపయోగ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు తొలగించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న కుండీల్లో మొక్కలు పెట్టించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎంపీడీవోకు వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు మంగళవారము గంభీరావుపేట మండల ఎంపీడీవో రాజేందర్ కు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్మికుల వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల ద్వారానే చెల్లించాలని నిర్ణయిస్తూ మార్చి 2న జారీ చేసిన మెమోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు గ్రామ పంచాయితీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెలా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రకటించిన విధంగా నేరుగా కార్మికుల వ్యక్తిగత ఖాతాలలో జమచేయాలని వినతిపత్రంలో కోరారు. వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, బకాయి వేతనాలు చెల్లించాలని, వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా కార్మికుల భద్రతను పరిగణలోకి తీసుకొని ఒక్కపూట పని కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయితీల్లో దాదాపు 60,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని పనిచేస్తూ ఎల్లవేళలా గ్రామాలను పారిశుభ్రంగా తీర్చిదిద్దుతూ గ్రామీణ



ప్రాంత ప్రజలకు ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతు పంచాయతీ కార్మికులు సేవలందిస్తున్నారని తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక పంచాయతీ కార్మికులకు ప్రతి నెల చెల్లించబడుతున్న రూ.9,500/ వేతనం నెలల తరబడి చెల్లించక పోవడంతో వంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆందోళనపోరాటాలు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణం స్పందించి పంచాయతీ కార్మికుల వేతనాల చెల్లింపు ప్రక్రియలో జరుగుతున్న ఇబ్బందుల శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో పంచాయతీ కార్మికులు దమ్మన్నపేట అంజయ్య, మొలుగూరి బిక్షపతి, లక్ష్మి, రవి , సకులవ్వ, ఎల్లవ్వ, బూదయ్య, సాయిలు, రాములు, లక్ష్మి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా బొప్ప నర్సయ్య

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన బొప్ప నర్సయ్య ను మంగళవారం రోజున ముస్తా బాద్ మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా తోట ధర్మేందర్, ఉపాధ్యక్షులుగా కుక్కల దేవేందర్, కోశాధికారిగా మేన్గని శ్రీనివాస్, అదిలక్ష్మ ణ్ లను, ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో మాజీ మండల అధ్యక్షులు మ్నేగని రాజు, మున్నూరు కాపు సంఘం రాష్ట్రఅధికార ప్రతినిధి మేన్గని మనోహర్, రాష్ట్ర నాయకులు శీలం స్వామి, జిల్లాల మల్లేశం, మాజీ ఎంపీటీసీ బొప్ప శ్రీధర్, చెక్కపల్లిరాజు, బండి ఎల్లం, శ్రీనివాస్, బండి రాములు, మొర్రాయిపల్లె సర్పంచ్ మేన్గని శ్రీనివాస్, శీలం సుధాకర్, వరాల లక్షీ ్మనారాయణ, బొప్ప శంకర్, వరుస సత్యం, దబ్బెడ రాములు, వరి లక్ష ్మణ్, బోప్పవిష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంగిటి అంజయ్య మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి అని అన్నారు. సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. గొప్ప సామాజిక సంస్కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిటి అంజయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు బోన్ల శ్రీశైలం, జంగిటి అనిల్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా పది విద్యార్థుల వీడ్కోలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు మంగళవారము ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు 10 జి పి ఎ సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. వీడ్కోలు పురస్కరించుకొని విద్యార్థుల నృత్యాలు పలువురిని అలరించాయి. 10వ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో గ్రామానికి చెందిన ఆరే శంకర్ బాబుశోభ దంపతుల కుమారుడు ఆరే గణేష్ పరీక్షల సామాగ్రి కి సంబంధించి పరీక్ష ప్యాడు, పెన్నులు స్కేల్ ఎరైజర్ హాల్ టికెట్ కవర్ లు విద్యార్థులకు అందజేశారు. పాఠశాల పక్షాన వారికి ఈ సందర్భంగా పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, తాడురి సంపత్ కుమార్, శనివారం నారాయణ, అజ్మీరా కవిత లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగన్నపేటలో మెగా వైద్య శిబిరం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారము మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ రకాలైన వైద్యులు గ్రామానికి 335 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇందులో వ్యాధి తీవ్రతను బట్టి 126 మందిని పెద్ద ఆస్పత్రికి సూచించడం జరిగింది. కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లయ్య, ఉప సర్పంచ్ అబ్బుర వేణి నరసింహులు, వైద్యాది. కారి అభినయ్, సిహెచ్ఓ రమేష్ లతోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్ళల్లపల్లె కాంగ్రెస్ గ్రామ శాఖ ఎన్నికలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని తాళ్ళల్లపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గుర్రాల రాజయ్య మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి నియామక పత్రాన్ని అందించారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన పెద్దలకు, నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీసాల కనకరాజు, ఉప సర్పంచ్ గొర్ల కమలాకర్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ చైర్మన్ మూడపల్లి చందు, జిల్లా యాదవ సంఘం నాయకులు నూనె శ్రీనివాస్ యాదవ్, కోలుపుల సందీప్, పెద లక్ష ్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని కంది కట్కూరు గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం జరిగిన ఇసుక ట్రాక్టర్ ప్రమాదములోడ్రైవర్ కు తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. వివరాల ప్రకారం వల్లంపట్ల గ్రామ ల్యాగల మధుకు చెందిన ట్రాక్టర్ పొత్తూరు వాగు నుండి ఇసుక లోడుతో వస్తున్న సమయములో కంది కట్కూరు గ్రామ శివారు మూల మలుపులో ప్రమాదానికి గురి కావడముతో డ్రైవర్ ల్యాగల బానుచందర్ కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.



## మోడల్ స్కూల్‌లో వీడ్కోలు పార్టీ వేడుకల

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ఎముస్తాబాద్ మండలం నామాపుర్ మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులకులో వీడ్కోలు పార్టీ వేడుకలను ప్రిన్సిపాల్ కొండల్ రెడ్డి ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎస్సై గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ పదవ తరగతి వరకే స్నేహాలు వుంటాయి. దాని తరువాత ఇంటర్మీడియట్, డిగ్రీలలో, వేరు వేరు ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వుంటుంది. విద్యార్థులు ఆన్ లైన్ గేమ్స్ కు అలవాటు పడవద్దని, వాట్సప్, ఇన్స్టాగ్రంలలో, స్నాప్ షాట్ లలో తెలియని వ్యక్తుల ఫోటోలు పెట్టి మోసం చేస్తారు. విద్యార్థులు ఆన్లైన్ మోసాలకు బలి కావద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ కొండల్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్



**రాయికల్ ప్రభాతవార్త:**

రాయికల్ మండల కేంద్రంలో పారిశుధ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి - ఇటిక్యాల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడి, పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మంగళవారం రాయికల్ మండల కేంద్రంలో పారిశుధ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, మార్కెట్ ప్రాంతాలు మరియు ప్రజా ప్రదేశాల్లో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలను పరిశీలించి, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతరం శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. పట్టణ ప్రజలకు శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం కోసం పారిశుధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం మండలంలోని ఇటిక్యాల గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడి కేంద్రం మరియు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల భవనాల పనులను పరిశీలించారు. చేపడుతున్న నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరితగతిన ఆరోగ్య, విద్యా సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య మరియు పోషకాహార సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సమయపాలనతో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె. రాము, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ చైర్మన్, స్థానిక సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త**

సమాజంలో మహిళల పాత్ర కీలకమని, నేడు పురోగమిస్తున్న శాస్త్ర సాంకేతిక రంగాలలో మహిళల ప్రాధాన్యత పెరిగిందని ఇది శుభ పరిణామమని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో విద్యార్థినులకు ఉపన్యాస మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ భూమేశ్ హాజరయ్యారు.మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని సమాజం లో మహిళా పాత్ర ఎంతో ముఖ్యం ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుందని అన్నారు. మగవారికి సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని




ఏర్పాటు చేశారు.అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఉపన్యాస వ్యాస రచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు ప్రొఫెసర్ వరప్రసాద్, నీరజ, మల్లికార్జున్ డా. జమున, సునీత, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. చంద్రయ్య, అధ్యాపకులు డా.శ్రీలత టీం సభ్యులు లత, శ్యామల పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ అంతర పంట సాగుపై రైతులకు అవగాహన

## కొడిమ్యాల రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పూడూర్, తిర్మలాపూర్ గ్రామాల రైతు వేదికలలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ కొడిమ్యాల రైతు వేదికలో పాల్గొని రైతులకు పలు వ్యవసాయ అంశాలపై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ పంటలో వరిని అంతర పంటగా సాగు చేసే విధానం, దాని ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై ఆయన వివరించారు. అంతర పంటల సాగుతో రైతులు అదనపు ఆదాయం పొందడంతో పాటు భూమి వినియోగం కూడా సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులకు ఉపయోగపడే యూరియా యాప్ వినియోగంపై అవగాహన కల్పించి, ఎరువుల వినియోగాన్ని శాస్త్రీయంగా చేయడం ద్వారా పంట దిగుబడులు పెంచుకోవచ్చని



సూచించారు. పశువులలో కనిపించే గాలికుంటు వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై కూడా వివరించారు. అనంతరం నిర్వహించిన పరస్పర చర్చ కార్యక్రమంలో రైతులు తమ సమస్యలను వ్యవసాయ శాస్త్రవేత్తలతో పంచుకొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రీష్మ, రాజేష్, తేజస్విని, శ్రీలత, వ్యవసాయ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తా

## -మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:**



కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తానని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మరోసారి నంచలన వాఖ్యలు చేశారు. జగిత్యాల ఇందిరా భవన్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంగళవారం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మార్పుపై మాట్లాడుతూ....జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక రోజే కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంపై కొంత ఆలోచించుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆనాడే ఊహించానని పేర్కొన్నారు.అంతే తప్పా ఇప్పుడు ఇంకా ముందుకు వెళ్లలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మిత్రులు, కార్యకర్తలు సూచనలు, సలహాలు తీసుకుంటానని సమయం, సందర్భం వచ్చినప్పుడు తగిన నిర్ణయం తీసుకుంటానని జీవన్ రెడ్డి తేల్చి చెప్పారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పట్టణాల అభివృద్ధి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని 1వ వార్డు రాజీవ్ బైపాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహమును పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, ప్రజల సౌకర్యాల కోసం మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నామని అలాగే ఈ వార్డులో కూడా కెనాల్ రోడ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగినదని, అయితే రాబోవు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ నిబంధనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు అందరూ సహకరించినపుడే సహరించినపుడే అభివృద్ధి సాధ్యమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, స్థానిక కౌన్సిలర్ చెట్టే గంగాధర్, కౌన్సిలర్లు, డి.ఈ ఆనంద్, ఎ ఇ అనిల్, అధికారులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# ఈవీఎం గోదాము తనిఖీ చేసిన కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మరియు కలెక్టరేట్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ మరియ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విముక్తి దీపిక సావిత్రీ బాయి పూలే

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



భారతీయ సామాజిక వ్యవస్థ లో శతాబ్దాలుగా దళిత, బహుజనులతో పాటు దూరమైన మహిళల విముక్తి కోసం పోరాడిన విప్లవ జ్యోతి సావిత్రీ బాయి పూలే అని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు,తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్,టీ బీసీ జేఏసీ జిల్లా శాఖ ల ఆధ్వర్యంలో భారతదేశం లో మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే వర్ధంతి వేడుకలను జిల్లా కేంద్రం లో ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా సంఘాల ప్రతినిధులకు మహాత్మా జ్యోతి రావు పూలే, సావిత్రీ బాయి పూలే మహనీయుల చరిత్ర పుస్తకాలను హరి అశోక్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమం లో టీ బీసీ జేఏసీ, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా పెన్షనర్ల ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాతం, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్ బీసీ జేఏ సి మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ, బీసీ, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పూసాల అశోక్ రావు,వెళముల ప్రకాష్ రావు, ఎం. డి. యాకూబ్, నాయిని సంజీవ రావు, ప్రసాద్,గంగము జలజ, కరుణ , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మారేడుగొండ గ్రామ సర్పంచ్ గుర్రం దేవేంద్ర అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రం దేవేంద్ర మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి వార్డును పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామంలోని పలు వార్డుల్లో మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు, రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమాలను చేపట్టారు. ప్రజల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రతపైనే ఆధారపడి ఉంటుందని, గ్రామస్తులందరూ సహకరించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

# 26న కరీంనగర్ న్యాయవాదుల సంఘం ఎన్నికలు

*కరీంనగర్ లీగల్,(ప్రభాతవార్త):*

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అతిపెద్ద బార్ అసోసియేషన్ (న్యాయవాదుల సంఘం) కరీంనగర్ జిల్లా కోర్టుది కాగా అందుకు సంబంధించి 2026 27 నూతన కార్యవర్గం ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల అధికారిగా నియమితులైన సీనియర్ న్యాయవాది రామకృష్ణ చారి ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ ఈనెల 9 నుండి 11 వరకు, వాటి పరిశీలన 12న, సరియైన నామినేషన్ల ప్రకటన 13న, నామినేషన్ల ఉపసంహరణ 16న ఉంటుందని తెలిపారు. పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను 17న ప్రకటించనున్నట్లు, పోటీ చేసే అభ్యర్థుల పరిచయం 23న ఉండనుండగా, ఎన్నికలను 26న ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల ఫలితాలను అదే రోజు సాయంత్రం ప్రకటించనుండగా ఎన్నికైన అభ్యర్థులు ఏప్రిల్ ఒకటో తేదీ రోజున బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ లో మొత్తం 1300 పైగా న్యాయవాదులు సభ్యత్వం కలిగి ఉండగా వారిలో 1080 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు.



# పంచాయతీ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలి

## కలెక్టర్ చిత్రా మిశ్రాఎన్ఆర్ఈజీఎస్ పనులపై సమీక్ష

*కరీంనగర్ కలెక్టరేట్,(ప్రభాతవార్త):*

గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.ఎన్ఆర్ఈజీఎస్ కార్యక్రమం ద్వారా మంజూరైన పలు ప్రభుత్వ భవనాల నిర్మాణ పనుల పురోగతిపై డిఆర్డిఒ, ఎంపీడీవోలు,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ కార్యక్రమం ద్వారా మంజూరైన గ్రామపంచాయతీ, అంగన్వాడి, పాఠశాల, ఇతర భవనాల నిర్మాణంలో వేగం పెంచాలన్నారు. ఇంకా ప్రారంభం కానీ పనులపై ఎంపీడీవోలు, తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. స్థలం కొరత ఉన్న గ్రామాల్లో ఎంపీడీవోలు, తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో సందర్శించి అనువైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని ఆదేశించారు. మండల స్థాయిలో సర్పంచ్,కార్యదర్శి,ఏఈ,డిఈ, ఎంపీడీవోలు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవన నిర్మాణాల వేగవంతానికి, అక్కడ ఎదురయ్యే సమస్యల పరిష్కరించాలని తగు చర్యలు తీసుకోవా లన్నారు.స్లాబ్,రూఫ్ లెవెల్ కు చేరుకున్న భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రజాపాలన కార్యక్రమంలో ప్రారంభించేలా ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్డి ఓ శ్రీధర్, పంచాయతీరాజ్ ఈఈ రహమాన్, ఎంపీడీవోలు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారమే లక్ష్యం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

*కరీంనగర్ కార్పొరేషన్, (ప్రభాతవార్త):*

నగరంలో ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తున్నట్లు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. మంగళవారం 19వ డివిజన్లో కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణతో కలిసి ఆయన పర్యటించారు. పాతపల్లె కాలనీలో యంత్రాల సహాయంతో డ్రైనేజీలలో పేరుకుపోయిన సిల్టును తొలగించారు.అనంతరం హరిహర, విజయదుర్గా కాలనీల్లో డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. ప్రధాన రహదారి చౌరస్తాలో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. నగరంలోని పలు డివిజన్లలో పారిశుధ్య పనులు నిర్వహిస్తూ, నీటి లీకేజీల నివారణ, వీధి దీపాల నిర్వహణ, అవసరమైన చోట అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ సుమన్, పారిశుధ్య అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలను బతికించుకోవాలి

## వార్షికోత్సవం లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

## మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి

*చిగురుమామిడి, (ప్రభాత వార్త):*

ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వారి విద్యకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని, తాము కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నామని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు. చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన పాఠశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నమోదు సంఖ్య పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యాధికారి జయప్రద మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లో విద్యా బోధన జరుగుతుందని, ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోకుండా అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయుల ద్వారా విద్యా బోధన జరుగుతుందన్నారు. పాఠశాల లో పెరిగిన విద్యార్థుల నమోదు సంఖ్య పై వారు సంతృప్తి వ్యక్తం చేసి ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. భవిష్యత్తు లో మండలం లోనే తమ పాఠశాలను ఉత్తమ పాఠశాల గా గుర్తింపు తీసుకురావటానికి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు శివరాం అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ జంగ శిరీష, ఉపసర్పంచ్ మేడబోయిన రాజు, వార్డు సభ్యులు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శివరాం, తాజా మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవం లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

*కరీంనగర్ టౌన్, (ప్రభాతవార్త):*

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్ ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# కొండగట్టుకు బండి సంజయ్ మహా పాదయాత్రబీజేపీ సీనియర్ నేతల భేటీ

*కరీంనగర్ టౌన్, (ప్రభాతవార్త):*

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరిట ఈనెల 14న తలపెట్టిన "మహా పాదయాత్ర"కు మేము సైతం అంటూ బీజేపీ శ్రేణులు తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులులేకుండా "అంజన్న ఆశీర్వాద యాత్ర" సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై మంగళవారం కరీంనగర్ లో బీజేపీ నాయకులు సమావేశమయ్యారు. బీజేపీ సీనియర్ నేత డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల ఇంఛార్జీ భండారి శాంతికుమార్, మోహన్ రెడ్డి,వివిధ జిల్లాల అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపీ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 14న చేపట్టే "అంజన్న ఆశీర్వాద యాత్ర"లో ఎదురైన సమస్యలపై చర్చించారు. అందులో ప్రధానంగా 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు జరుగుతున్నందున....పాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు వినతి పత్రం అందజేయాలని నిర్ణయానికి వచ్చారు. అదే సమయంలో 14న (శనివారం) ఉదయం 6 గంటలకే మహాశక్తి ఆలయానికి చేరుకునేలా మీడియా,సోషల్ మీడియా వేదికగా ప్రతి ఒక్కరికీ సమాచారం ఇవ్వాలని తీర్మానించారు.అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు, బీజేపీ శ్రేణులు, కాషాయ దళం తరలి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఇప్పటికే కరీంనగర్ లోని "మేం కూడా పాల్గొంటాం" అంటూ పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు, హిందుత్వ వాదులు, భక్తమండళ్ల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యుల నుండి ఫోన్లు వస్తున్నాయని స్థానిక కార్పొరేటర్, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ సమావేశంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి, శాంతి కుమార్ మాట్లాడుతూ 'అంజన్న ఆశీర్వాద యాత్ర"లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి అడుగులో అడుగు వేసే అవకాశాన్ని కల్పించేలా ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల అధ్యక్షులను కోరారు. దాదాపు 40 కి.మీల మేరకు కాలి నడకన వెళ్లి కొండగట్టు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు.మరోవైపు నూతన ప్రజాప్రతినిధులతో కలిసి బండి సంజయ్ పాదయాత్రకు వస్తుండటంతో...ఆయా గ్రామాల్లోని,కాషాయ కార్యకర్తలు,హిందుత్వ వాదుల్లో జోష్ నెలకొందనీ తెలిపారు...



# అంగన్‌వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం, పౌష్టికాహారం పంపిణీ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని 27వ వార్డు కృష్ణ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం వివిధ సేవా కార్యక్రమాలు అత్యంత కోలాహలంగా జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పోషక



విలువలపై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలను నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించేందుకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అలాగే చిన్న పిల్లలకు మొదటిసారి ఘన పదార్థాలను తినిపించే అన్నప్రాసన వేడుకను శాస్త్రోక్తంగా జరిపారు. గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య రక్షణ కోసం కోడిగుడ్లు, పౌష్టికాహారాన్ని అందజేశారు. చిన్న పిల్లల ఎదుగుదల కోసం బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ, కెవికె ప్రశాంత్, అంగన్‌వాడీ టీచర్లు వినయశ్రీ, మల్లిక, ఆర్పీలు మంజుల, సంధ్య, ఆశా వర్కర్లు స్వప్న, సరిత పాల్గొన్నారు.

# మూడేళ్ళు గడుస్తున్నా అడుగు ముందుకు పడని పూలే, అంబేద్కర్ భవన నిర్మాణం

## -- మంత్రులకు విన్నవించినా ఫలితం శూన్యం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మహాత్మా జ్యోతిరావు పూలే, బి.ఆర్. అంబేద్కర్ భవన నిర్మాణం మూడేళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తికాకపోవడంపై స్థానిక నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా పరిస్థితిలో మార్పు రాలేదని వారు పేర్కొన్నారు. గతంలో ఈ భవన నిర్మాణానికి ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుండి కోటి రూపాయలు మంజూరయ్యాయి. అయితే, అప్పట్లో సదరు కాంట్రాక్టర్ 21 లక్షల రూపాయలు డ్రా చేసుకుని, కేవలం పునాది వరకు మాత్రమే పనులు చేసి మధ్యలోనే వదిలేశారు. ప్రస్తుతం ఇంకా 79 లక్షల రూపాయల నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటికి సంబంధించి కొత్తగా కొటేషన్లు ఆహ్వానించి, టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని నాయకులు కోరుతున్నారు.

**-- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి...**

హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన వేల్పుల ప్రభాకర్ బృందం, భవన నిర్మాణానికి సంబంధించిన పాత ప్రొసీడింగ్ కాపీని అందజేసింది. గతంలో నిర్వహించిన ప్రజా పాలన 99 రోజుల సభలో కూడా ఈ అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు చొరవ తీసుకుని, మంత్రులతో మాట్లాడి వెంటనే నిధులు విడుదల చేయించి భవన నిర్మాణాన్ని పూర్తి చేయించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల ప్రభాకర్, తునికి సమ్మయ్య, వేల్పుల రత్నం, బత్తుల రాజలింగం, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రీయ ఎరువులనే రైతులు వాడాలి

## -- ఏడిఏ సునీత

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రైతులు రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులను వాడాలని హుజురాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు గుండా సునీత అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ క్లస్టర్ రైతు వేదిక లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నూతన వ్యవసాయ



విధానాలను రైతులు అలవర్చుకోవాలన్నారు. పచ్చిరొట్ట పంటలు, పప్పు దినుసులు పొలంలో కలియదున్ని జీవన ఎరువులను వాడడం వల్ల భూమి యొక్క కర్బన శాతం పెంచుకోవచ్చు అని, పోషకాల లభ్యతను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రైతులు కృత్రిమ ఎరువుల వాడకాన్ని తగ్గించి సహజ వనరులను ఉపయోగించుకొని సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులను తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందాలని అన్నారు. రైతులు జీవన ఎరువులు అయినటువంటి అజొస్పైరులం ఫాస్ఫరస్ బ్యాక్టీరియా, పొటాషియం మోబిలైజింగ్ బ్యాక్టీరియా వంటి సహజ ఉత్పత్తులను వాడి ఎరువుల కృత్రిమ ఎరువులను తగ్గించుకోవడం పంట సంరక్షణకై పంచగవ్య, దశపత్రి కషాయం వేపకషాయము లాంటివి వాడుకోవాలని అన్నారు. ఏఓ భూమిరెడ్డి మాట్లాడుతూ... శిలీంద్ర నాశనం ట్రైకోడెర్మాభిరెడ్డి సుడోమోనాస్ వాడకము, వాటి లాభాల గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం స్రవంతి, ఏఈఓ సౌమ్య, గ్రామ ఉప సర్పంచ్ నారాయణ రెడ్డి, ఏఈఓ నిఖిల్, రైతులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ర్యాలీ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుతూ మంగళవారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. మంగళవారం హుజురాబాద్ ప్రభుత్వ




డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రాంపూర్ గ్రామంలో పలు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పర్యావరణం పరిరక్షణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను ప్లకార్డులు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముషం సంగీత, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ సరళ, ఝాన్సీ రాణి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రదీప్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, కమిటీ సభ్యులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... స్త్రీ విద్య కొరకు



ఎన్నో అవమానాలను, చీత్కారాలను అగ్రకుల బ్రాహ్మణుల నుండి ఎదుర్కొని స్త్రీ విద్యతో పాటు స్త్రీ జనోద్ధరణకు తన జీవితాన్ని ధారబోసిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని, ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో ఒక దేవత మూర్తిగా కొలువై ఉంటారని, నేడు స్త్రీలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో పురుషులతో పాటు సమానంగా అన్నింట ముందడుగు వేయడానికి సావిత్రిబాయి కృషి ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే కమిటి గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, మండలం ఉప సర్పంచుల ఫోరం కన్వీనర్ వన్నాల శివాజీ, పూలే కమిటి గౌరవ అధ్యక్షుడు సందేల వెంకన్న, సాగర్, శ్రీనివాస్, సమ్మయ్య, రాజేందర్, గోస్కుల మధుకర్, తిరునగరి రమేష్, దేవునూరి బాబు, దివిటి సురేష్ బాబు, సమ్మయ్య, ప్రవీణ్ కుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన తన అవయవాలు పదిలం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ పట్టణానికి చెందిన బొగ్గుల రాహుల్ గాయపడి మృతి చెందగా తన అవయవాలు దానంతో పదిలంగా నిలిచాడు. వివరాల్లోకెళితే... ఈనెల 7న రాజ్ భవన్ రోడ్ లో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. మూడు రోజుల పాటు చికిత్స పొందిన రాహుల్ బ్రెయిన్ డైడ్ అయ్యిందని డాక్టర్లు ప్రకటించారు. ఎప్పుడూ అందరితో కలిసి మెలిసి నవ్వుతూ నవ్విస్తూ... అందరికీ సహకారంతో ఉండే రాహుల్ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. తల్లిదండ్రులు రాజేశం అనురాధ తమ కుమారుడు రాహుల్ మృతి చెందిన దుఃఖాన్ని దిగమింగుకొని ఆయన మంచితనం అతడు మృతి చెందిన పది మందికి గుర్తుండే విధంగా అవయవ



దానానికి అంగీకరించారు. జీవన్ ధన్ ద్వారా అతని అవయవాలైన రెటినా, గుండె, మూత్రపిండాలు, లివర్ లను అందజేశారు. కాగా మంగళవారం రాహుల్ అంత్యక్రియలు హుజురాబాద్ లో కుటుంబ సభ్యుల, బంధుమిత్రుల కన్నీళ్ల మధ్య జరిగాయి.

# పదో తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్ల సాధనే కీలకం

## -- ఎంఈఓ విడపు శ్రీనివాస్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించాలంటే ఉపాధ్యాయులు సూచించిన మెళకువలు పాటిస్తూ, మోడల్ పేపర్లను క్షుణ్ణంగా రివ్యూ చేసుకోవాలని హుజురాబాద్ మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం కందుగుల జి.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెల్మెల్ల సంజీవరెడ్డి అధ్యక్షత వహించగా, ఎంఈఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున, ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అనితతో పాటు ఉపాధ్యాయ బృందం మమత, సమ్మయ్య, నాగిరెడ్డి, ఒరుగంటి తిరుపతి, రంగు దామోదార చారి, ఆగారెడ్డి, శ్యామల, విజయలక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



# తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:



మండల రెవెన్యూ అధికారులు  మండల ప్రజలకు మెరుగైన సేవలు వేగవంతంగా అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు మంగళవారం ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష  మండలంలో 75 లక్షల రూపాయల గ్రాంట్ నిధులతో నూతనంగా నిర్మించిన మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,  కలెక్టర్ శ్రీ హర్ష లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ మండలంలో ఎం.ఆర్.ఓ కార్యాలయ నిర్మాణం చాలా రోజులుగా పెండింగ్ లో  ఉందని, 75 లక్షల రూపాయలతో అన్ని వసతులతో కూడిన నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. నూతన కార్యాలయం నుంచి ప్రజలకు మెరుగైన సేవలు అందాలని, వారి సమస్యలు సత్వరపు పరిష్కారం అయ్యే దిశగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ గ్రామాలను క్లస్టర్ గా విభజించి ప్రతి క్లస్టర్ కు గ్రామ పరిపాలన అధికారి నియమించామనితెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత డిస్పోజ్ చేయాల్సి ఉంటుందని , ప్రతి దరఖాస్తు వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా



అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, ప్రజలకు సేవలు అందించే రెవెన్యూ శాఖకు మండలంలో మంచి కార్యాలయం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని, ఎలాంటి ప్రాంతమైన హాలో శ్రీరాంపూర్ మండలానికి ఒక గుంట కూడా ఎండిపోకుండా నేర్నామని రైతులు అధైర్య పడద్దని ఆయన అన్నారు ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరతునట్లు ఉంటున్నారని వారిని మందలించి బదిలీ చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్కు సూచించారు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద రైతులకు ఉన్న భూ హక్కుల సంరక్షణ కోసం భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.  అనంతరం కాల్వ శ్రీరాంపూర్ నుండి హైదరాబాదుకు నూతనంగా బస్సు ప్రారంభించారుఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మండల తహసిల్దార్ జగదీశ్వర్ రావు, ఎంపిడిఓ రామ్మోహన్ చారి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి  సర్పంచులు బంగారి రమేష్ తుల మనోహర్ రావు మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదనమైన సదయ్య ఆయా గ్రామాల సర్పంచులుఉపసర్పంచ్లుప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ఆరోగ్య చైతన్యం కోసం 2కే రన్

## మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రజల్లో ఆరోగ్య చైతన్యం కోసం 2కే రన్ నిర్వహించడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగాప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని విద్యార్థులు, యువకులు, మహిళలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆరోగ్యం మనిషికి అత్యంత విలువైన సంపద అని పేర్కొన్నారు. నిత్యం వ్యాయామం చేయడం, నడక అలవాటు చేసుకోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. పట్టణంలోని శాస్త్రీయ



నగర్ మెయిన్ రోడ్డు నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు సాగిన ఈ 2కే రన్ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన లభించింది. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్, ఎంఈఓ రాజయ్య, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఐల రమేష్, కౌన్సిలర్లు, అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కన్స్యూమర్ రైట్స్ ఇండియా జిల్లా కార్యవర్గం ఏర్పాటు

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా కొండ కుమార్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలనే లక్ష్యంతో కన్స్యూమర్ రైట్స్ ఇండియా ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. గోదావరిఖనిలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఈ నియామకాలు ప్రకటించారు. సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి తౌటం చేతన సోని ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి లీగల్ అడ్వైజర్ భూమయ్య, శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తూ వివిధ బాధ్యతలను అప్పగించారు. పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా కొండ కుమార్ను, జనరల్ సెక్రటరీగా అల్లం రామ్మోహన్ను, జాయింట్ సెక్రటరీగా బుట్టి శివను, వైస్ ప్రెసిడెంట్గా



సిరిపురం శ్రీనును, ఎగ్జిక్యూటివ్ మెంబర్గా రవిని నియమించారు. అలాగే సుల్తానాబాద్ మండల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా ఆషాడం లక్ష్మీరాజ్యం, జనరల్ సెక్రటరీగా బాపును నియమించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు వేదికగా ది గ్రేట్ ఇంగ్లీష్ గాలా

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు "ది గ్రేట్ ఇంగ్లీష్ గాలా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా వారి భాషా నైపుణ్యాలను మెరుగుపరచేందుకు దోహదపడింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఇంగ్లీష్ ప్రసంగాలు, కథలు, కవితా పఠనం, నాటికలు తదితర కార్యక్రమాలను ప్రదర్శిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకునేలా సాగడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ఇంగ్లీష్ భాషలో ప్రావీణ్యం సాధించడం ద్వారా



భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా ముందుకు వచ్చి తమ ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయం అని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు వేదికపై మాట్లాడే ధైర్యం పెంపొందించుకోవడంతో పాటు సృజనాత్మకతను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



# స్వచ్ఛత కార్యక్రమాలతో చీకురాయి ప్రగతి

## సర్పంచ్ ఓదెల శ్రీనివాస్



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** స్వచ్ఛత కార్యక్రమాలతో చీకురాయి ప్రగతి దిశగా అడుగులు వేస్తోందని సర్పంచ్ ఓదెల శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక తొంభై తొమ్మిది రోజుల్లో భాగంగా గ్రామంలో పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలోని పలు వార్డుల్లోని మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించే పనులు చేపట్టారు. గ్రామాన్ని ఆరోగ్యవంతంగా ఉంచేందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్, కార్యదర్శి శంకరయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సీఐఎస్ఎఫ్ 57వ రైజింగ్ డే

## రామగుండం యూనిట్ ఘన వేడుకలు





**ఎన్టీపీసీ, ప్రభతవార్త:** సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సి ఐ ఎస్ ఎఫ్) యొక్క 57వ రైజింగ్ డేను రామ గుండం ఆర్ఎస్టీపీఎస్ యూనిట్ ఘనంగా నిర్వహించింది. సెరిమోనియల్ పరేడ్లో సిబ్బంది క్రమశిక్షణ, సమన్వయం  ఆపరే షనల్ నైపుణ్యాలను ప్రదర్శించి, ప్రొఫెష నలిజం పరిపూర్ణతను చూపారు. ముఖ్య అతిథిగా ఎన్టీపీసీ  (రామగుండం తెలంగాణ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతా  హాజరై బెస్ట్ పరేడ్ కమాండర్ మరియు బెస్ట్ ప్లాటూన్ సిబ్బందికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ, సి ఐ ఎస్ ఎఫ్ మేనేజ్మెంట్ సీనియర్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఓసీ-5 ప్రాజెక్ట్లో రికార్డు స్థాయి బొగ్గు రవాణా

## 20 రోజుల ముందుగానే లక్ష్య సాధన

**గోదావరిఖని, ప్రభాత వార్త:** సింగరేణి ఆర్జీ-I ఏరియాలోని ఓసీ-5 ప్రాజెక్ట్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన బొగ్గు రవాణా లక్ష్యాన్ని 20 రోజుల ముందుగానే సాధించి రికార్డు సృష్టించింది. కేటాయించిన 32 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 32 లక్షల 7 వేల టన్నుల బొగ్గును రవాణా చేసి 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జీ-I ఏరియా జనరల్ మేనేజర్ డీ.లలిత్ కుమార్ ప్రాజెక్ట్ ఉద్యోగులు, మహిళా కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, సూపర్వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులను అభినందించారు. వారి సమిష్టి కృషి వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని ఆయన పేర్కొన్నారు. ఈ అద్భుత విజయం ఆర్జీ-I ఏరియాకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ఇది స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను కూడా అధిగమించాలని జీఎం పిలుపునిచ్చారు.

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

## ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయని జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఫిజిక్స్ 2 మరియు ఎక్నామిక్స్ 2 పరీక్షలు జరిగాయని ఆమె పేర్కొన్నారు. మొత్తం 4,829 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 4,735 మంది హాజరయ్యారని, 94 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని వివరించారు. నేటి పరీక్షలకు 98 శాతం హాజరు నమోదైందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి తన ప్రకటనలో తెలిపారు.

చొప్పదండి వార్త

## ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**ఎంపీడీవో రాజేశ్వరి**

రామడుగు, ప్రభాతవార్త :



మండలం లోని గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని రామడుగు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ రాజేశ్వరి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఐదవ రోజున మండలంలోని షానగర్ గ్రామంలో పనులను పరిశీలన చేశారు. సర్పంచ్ గునుకొండ శైలజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోడ్డు పరిశుభ్రత, శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు రోడ్డు మురికి కాలువలో చెత్త వేయవద్దని సూచించారు రోడ్లను ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలు చేపట్ట వద్దన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని, క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. ప్లాస్టిక్ వాడిన వారిని గుర్తించి జరిమానాలను విధించాలని తెలిపారు. వివాహ వేడుకల్లో, శుభకార్యాలలో స్టీల్ ప్లేట్లు గ్లాసులు వాడాలని కళ్యాణమండపం యజమానులు తప్పనిసరిగా స్టీల్ వస్తువులను అందుబాటులో ఉంచాలని ప్లాస్టిక్ వస్తువులు వినియోగించినట్లయితే వారికి జరిమానా విధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గునుకొండ శైలజ, మాజీ సర్పంచ్ అశోక్ కుమార్ ఉప సర్పంచ్ చిరుత అంజయ్య, పంచాయతీ కార్యదర్శి పోన్నం మధుసూదన్, వార్డు సభ్యులు పర్లపెల్లి పుష్పలత శంకర్, పర్లపెల్లి నరేష్, పెంటి శంకర్, కొత్త అనిల్ ,తిరుపతి స్నైల్ల, ఏఎన్ఎం సునీత,కరుణ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మల్యాల/ ప్రభాతవార్త




తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర వహించిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ఫోరం అధ్యక్షులు జవాజి శంకర్ లు కోరారు, మంగళవారం హైదరాబాదు లో మిలీనియం మార్చ్ సందర్భంగా అమరవీరులకు ఘన నివాళులర్పించారు, తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కొరకు గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఉద్యమకారుల హక్కుల ను పొందుపరచడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కమిటీ ఏర్పాటు చేయకపోవడం తెలంగాణ ఉద్యమకారులను నిరాశ పరుస్తుందని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలుపరిచే విధంగా కార్యచరణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు, కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు సత్యం రావు, వైస్ చైర్మన్ రాగుల రాజు , జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి రాజేష్ తో పాటు 33 జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గ మండలాల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పాల్గొన్నారు,

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణ పరిధిలోని ఐదో వార్డుకు చెందిన గుండేటి విజయ్ ఉపాధి కోసం హైదరాబాదు వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఐదో వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్ వార్డు ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వీణాదరి విద్యార్థికి బంగారు పతకం

చొప్పదండి ప్రభాతవార్త:




కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని తీగలగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించినఖేలో ఇండియా అస్మిత ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెపక్ తక్రా లీగ్ 202526 లో చొప్పదండి పట్టణంలోని వీనాధరి హై స్కూల్ క్రీడాకారిణిలు ప్రథమ స్థానం నిలిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రెటరీ గన్ను విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు గెలుపొందిన క్రీడాకారిణిలను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, పిఈటీ ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## ఏడవ వార్డులో ప్రజా పాలన

చొప్పదండి ప్రభాతవార్త:




పట్టణంలోని ఏడో వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వార్డులో ఉన్న వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు ఏడవ వాడు ప్రజలను చైతన్య పరిచారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ ఏడవ వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ తోడేటి మనోహర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివాని శానిటరీ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ ఎం అంజయ్య పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## డంపింగ్ యార్డు, డి ఆర్ సి సి సెంటర్ మరియు కంపోస్ట్ యార్డ్‌ను పరిశీలన

**మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నర్సింగాపూర్ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్‌లో ఇటీవల తరచూ మంటలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అక్కడికి వెళ్లి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తడి మరియు పొడి చెత్తను వేరు చేసి అందిస్తే తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారు చేయడం జరుగుతుందని, అలాగే పొడి చెత్తను డి ఆర్ సి సిసెంటర్ ద్వారా రీసైక్లింగ్‌కు పంపడం జరుగుతుందని తెలిపారు. అయితే ప్రజలు చెత్తను పూర్తిస్థాయిలో వేరు చేసి ఇవ్వకపోవడం వల్ల వాటిని అలాగే డంప్ చేయాల్సి వస్తోందని, దాంతో ఇలాంటి మంటలు చోటు చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. కాబట్టి ప్రజలు మున్సిపాలిటీకి సహకరించి చెత్తను తడి మరియు పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని, మున్సిపల్ కార్మికులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మున్సిపల్ పాలక వర్గం తరపున వార్డు వార్డుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చెత్త వేరు చేయడం పై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని, అందరం కలిసి జగిత్యాల మున్సిపాలిటీని పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం స్పందన, టీపీఓ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్లు లత, రాము, ఈఈ శ్రీకాంత్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్యాల ఆరోగ్య కేంద్రంలో క్షయ నిర్ధారణ శిబిరం

మల్యాల/ప్రభాతవార్త



క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు, మంగళవారం ఆయన మల్యాల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిజిటల్ మొబైల్ ఎక్స్రే మిషన్తో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఎక్స్ రే మిషన్ తో వ్యాధి నిర్ధారణ అవుతుందని, దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు, ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన 60 మందికి ఈ పరీక్షలను జరిపారు, కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మోనిక, హెచ్ఈఓ రమేష్, పర్యవేక్షకురాలు రాజమ్మ, ఎస్ టి ఎస్ శ్రీనివాస్, రేడియోగ్రాఫర్ వికాస్, రాజీవ్ పాల్గొన్నారు

## కేంద్ర సహాయ మంత్రి బండి మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

మల్యాల,/ ప్రభాతవార్త

కేంద్ర సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 14వ తలపెట్టిన "కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర" భాగంగా చేపడుతున్న మహాపాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మల్యాల మండల బిజెపి అధ్యక్షుడు మల్లేశం కోరారు, మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు ,పార్టీ కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొనాలని ఆయన కోరారు,

## రామన్నపేటలో తారు రోడ్డు కోసం స్వచ్ఛందంగా రోడ్డు వెడల్పు

మల్యాల /ప్రభాత వార్త

మండలంలోని రామన్నపేట గ్రామంలో గ్రామస్తులందరూ గ్రామ అభివృద్ధి దృష్ట్యా రోడ్లను వెడల్పు చేసేందుకు స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకున్నారు, గ్రామంలో ఇరుకుగా రోడ్లు ఉన్నందున డబల్ రోడ్డు నిర్మాణ పనులు ఆగి ఏడాది అవుతున్నందున గ్రామస్తులందరూ తమ ఇంటి నిర్మాణాలను పాక్షి కంగా తొలగించేందుకుగాను గ్రామ అభివృద్ధి సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో పలుమార్లు చర్చించి ఈ మేరకు 30 ఫీట్ల రోడ్ల వెడల్పు చేసేందుకు అన్ని వర్గాల ప్రజల సహకారంతో రోడ్ల వెడల్పు కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు మహేందర్ రెడ్డి ,రియాజ్ తెలిపారు, దీంతో గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుండి రామన్నపేట చౌరస్తా వరకు 30 ఫీట్ల రోడ్ల వెడల్పుతో ఇరువైపులా జెసిబి లతో కూల్చివేత కార్యక్రమాన్ని నిర్వహించారు, రోడ్ల వెడల్పు, అభివృద్ధి కోసం సహకరిస్తున్న సర్పంచ్ వ కులాభారం మోర్య, మాజీ సర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, గ్రామానికి చెందిన నాయకులు, పలువురు కుల నాయకులకు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు,వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు,



# నాణ్యత రోడ్డు వేయకపోతే ఉరుకోము

రోడ్డు పనులు పరిలించిన బీజేపీ నాయకులు

కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ఫిర్యాదు చేస్తాం

బీజేపీ మండలాధ్యక్షుడు బాలాజీ

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు వేసి బిల్లులు తసుకుంటమంటే ఊరుకునేది లేదని బిజెపి మండలాధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ధర్మారం నుంచి వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి వరకు నిర్మించే తారు రోడ్డు నిర్మాణం పనులను బిజెపి మండల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూపిఎంజిఎస్ వై కింద రూ. 2 కోట్ల66 లక్షలు కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, మాజీ మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ రావు కృషి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేపట్టి ప్రజాధనం వృధా చేస్తున్నాడని ఆరోపించారు. నాణ్యతలేని మట్టిని తీసి



ఇరు వైపుల పోయడం జరిగిందన్నారు. మట్టిని తీయకపోతే రోడ్డు ఎత్తు ఉండి, కంకర పోసి పైపైన పూతల పూసి పనులు పూర్తి చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.నాణ్యతలేని రోడ్డు పనులను చేసి, భవిష్యత్ తరాలకు రవాణా సౌకర్యం అందించే రోడ్డుకు నాణ్యత పాటించకపోతే కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లి కాంట్రాక్టర్ అధికారులపై చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపడతామన్నారు. ఆయన వెంట జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రంతో పాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి

వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్



**చందుర్తి ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, మార్చి 14 వ తేదీ నుండి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ అన్నారు. మంగళవారం చందుర్తి మండలంలోని చందుర్తి, మల్యాల గ్రామాల్లో జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన 6 రకాల విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపటి రామస్వామి, సర్పంచులు పులి సత్యం, బొజ్జ మల్లేశం, కటకం మల్లేశం నాయకులు గోట్టే ప్రభాకర్, మ్యాకల పర్శరాములు, కరీం, శ్రీనివాస్, క్రాంతి,పల్లపు ఇసాక్, ప్రసాద్, వెంకటేష్ దారం చంద్రం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్నూరు కాపు సత్రంలో మహిళా దినోత్సవ వేడుకలు

పలువురు మహిళలను సన్మానించిన కొండా దేవయ్య

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోనీ మున్నూరు కాపు సత్రంలో సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులను, మున్సిపల్ ఆర్పీలను, మోప్మా మహిళలను ఘనంగా సత్కరించి అభినందించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ఇది సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. అలాగే మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో బిసి సాధికారక సంఘం జిల్లా అధ్యక్షులు పోలస నరేందర్, సత్రం డైరెక్టర్ మారం కుమార్, ఇల్లందుల వెంకటేశం, తోపాటు మహిళలు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షునిగా రాజం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గౌడ సంఘం అధ్యక్షునిగా దొంతరవేణి రాజం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక గౌడ సంఘంలో నిర్వహించిన ఎన్నికల్లో నూతన పాలకవర్గంను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దొంతరవేణి రాజయ్య, కోశాధికారిగా అబ్బాస్ లక్షి ్మనారాయణ, కార్యదర్శిగా రామదాసు, సహయ కార్యదర్శిగా విక్కుర్తి పర్శరాములు ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాజీపేట పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సంబరాలు

వేములవాడ రూరల్ :ప్రభాతవార్త :

వేములవాడ రూరల్ మండలం లోని హన్మాజిపేట్ గ్రామం లోని పీఎంశ్రీ జెపిహెచ్ఎస్, హన్మాజిపేట్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి తొమ్మిదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినులు మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సి.ఎస్. శ్రీకాంతరావు గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పరీక్షలకు సమయపాలనతో సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మరియు మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. జీవితంలో కష్టపడి పనిచేస్తే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని చెప్పారు.అనంతరం విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటిన పోలీసులు

అగ్ని ప్రమాద కుటుంబానికి అండ

చందుర్తి ప్రభాతవార్త:

**పోలీసులంటే కఠినులే కాదు... ఔదార్యాన్ని చాటారాని చెప్పడానికి నిదర్శనం చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సంఘటనే నిదర్శనం...**



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మంజుల శేఖర్ రజితల పూరి గుడిసె ప్రమాదవశాత్తు సోమవారం దగ్ధం కాగా నిరాశ్రయులైన పేద కుటుంబానికి చందుర్తి పోలీసులు అండగా నిలిచారు, ప్రమాదం జరిగిన తీరును మీడియా ద్వారా తెలుసుకున్న చందుర్తి సర్కిల్ ఇన్స్ పెక్టర్ గాండ్ల వెంకటేశ్వర్లు, ఎస్సై జిల్లెల రమేష్ లు బాధిత కుటుంబాన్ని మంగళవారం సాయంత్రం పరామర్శించి 25 కిలోల బియ్యంతో పాటు వంట సామాగ్రి, వంట పాత్రలు, దుప్పట్లను పంపిణీ చేశారు, విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీసులు కఠినత్వాన్ని మరిచి సేవా బావాకులుగా మారడంతో మండల ప్రజలు శభాష్ పోలీస్ అంటూ సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు,విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గుడిసె దగ్ధం కావడంతో ఇంట్లో గల వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి, పోలీసుల సేవా భావాన్ని చూసి నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు చాలామంది ముందుకొస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ లు మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## గోదావరి జలాలకు పూజలు

**చందుర్తి ప్రభాతవార్త:**



చందుర్తి మండలానికి గోదావరి జలాలు రావడంతో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో గోదావరి జలాలకు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు, రైతన్నలు వేసిన పంటలు ఎండిపోకుండా ముందస్తుగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశిం చడంతో గోదావరి జలాలను విడుదల చేశారు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ రైతులు వేసిన పంటలు ఎండిపోకుండా ముందస్తుగా గోదావరి జలా లను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి విడుదల చేయించారన్నారు, ప్రతిపక్ష పార్టీ నాయకులు అధికార పార్టీపై బురదజల్లే ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పం చులు పులి సత్యం గౌడ్, కటకం మల్లేశం బొజ్జ మల్లేశం, నాయకులు గోట్టే ప్రభాకర్, ముకుంద రెడ్డి, న్యాత నవీన్, ఏఎంసీ డైరెక్టర్లు ఈసారి శ్రీనివాస్, కరీం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## ఈ నెల 16న ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** వంటలు బంద్ చేసి హైదరాబాద్ వేదికగా తమ నిరసనను తెలియజేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నిర్ణయించింది. మార్చి 16వ తేదీన రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా, తమ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ మేరకు వంట కార్మికులకు 10 వేల వేతనం అమలు చేయాలని వారు కోరారు. కోడిగుడ్లు మరియు నిత్యావసర వస్తువులను ప్రభుత్వం నేరుగా సరఫరా చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లులు చెల్లిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళావతి, పల్లె లత, మారెం కొమురమ్మ, అమరగాని లక్ష్మి, లక్ష్మి, అంజమ్మ, రాజవ్వ, బూదవ్వ తదితరులున్నారు.

# మంథని మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతాం

## మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్

**మంథని ప్రభాతవార్త:**

రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో మంథని మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దడానికి తాము నిరంతరం కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నెల రోజుల్లోపు ఆయన నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాభిమానాన్ని చూరగొరుతున్నారు. మంగళవారం ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంథని పట్టణం లోని జూనియర్ కళాశాల మైదానంలో పారిశుద్ధ్య పనులు స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని అన్నారు . ప్రజా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ మైదానములో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పిచ్చి మొక్కలను తొల గించారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని మున్సిపల్ ను రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దు



తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం ద్వారా మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో ఉన్న అన్ని ప్రాంతాల్లోనే రోడ్లను డ్రైనేజీలను సంపూర్ణంగా శుభ్రం చేస్తామన్నారు దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు పారిశుధ్య కార్యక్రమానికి పరిసరాల పరిశుభ్రతకు తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు అన్ని వార్డుల్లో స్ట్రీట్ లైన్లను అప్డేట్ చేస్తామన్నారు మున్సిపల్ పరంగా చేపట్టే ఈ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు పట్టణాన్ని అన్ని రంగాల్లో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు , వాకర్స్ పాల్గొన్నారు.

# ఒలంపియాడ్ పరీక్షల్లో కాకతీయ విద్యార్థుల ప్రభంజనం

**మంథని రూరల్ ప్రభాతవార్త :**



విద్యార్థుల్లో సైన్స్ గణితం పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు సైన్స్ ఒలంపి యాడ్ ఫౌండేషన్ నిర్వహించే అంతర్జాతీయ స్థాయి పరీక్షలైన నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ (ఎన్ఎస్ఓ) ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ (ఐఎంఓ) పరీక్షల్లో పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ ఒలంపియాడ్ పరీక్షల్లో దేశంలోని వేలాది పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ఈ సంవత్సరం నిర్వహించిన ఎన్ఎస్ఓ పరీక్షల్లో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 146 మంది విద్యార్థులు సెకండ్ లెవల్‌కు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అలాగే 128 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారని పేర్కొన్నారు. అదేవిధంగా ఐఎంఓ పరీక్షల్లో 248 మంది విద్యార్థులు పాల్గొనగా 74 మంది విద్యార్థులు సెకండ్ లెవల్‌కు అర్హత సాధించారని, అందులో 44 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించి పాఠశాల ప్రతిష్ఠను పెంచారని అన్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడి సాధన చేస్తే విజయం తప్పకుండా సాధ్యమని, సమయపాలన, క్రమశిక్షణ సానుకూల ఆలోచనలు విజయానికి ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజనీ మిశ్రా మాట్లాడుతూ విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. చదువుతో పాటు మంచి నైతిక విలువలు కూడా జీవితంలో ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని సి.ఆర్.పీ మల్లయ్య, పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

## పాఠశాల హెచ్ఎం నరసింహారావు

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా ధైర్యంగా పబ్లిక్ పరీక్షలు రాయాలని ఆరెంద జడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం నరసింహారావు సూచించారు. మంగళవారం మంథని మండలం ఆరెంద గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఘనంగా ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, అతిథులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్ఎం నరసింహారావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు జీవితంలో ఒక కీలక దశలోకి అడుగుపెడుతున్నారని పేర్కొన్నారు. రాబోయే పబ్లిక్ పరీక్షలను భయం లేకుండా ధైర్యంగా రాయాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పాఠాలను పునరావృతం చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి.ఆర్.పి మల్లన్న మాట్లాడుతూ పదవ తరగతి అనంతరం ఇంటర్మీడియట్‌లో చేరినప్పుడు విద్యార్థులు మంచి విద్యార్థులుగా గుర్తింపు పొందాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి ఆదర్శంగా



నిలవాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, సమయపాలన ఎలా పాటించాలి, ప్రశ్నాపత్రాన్ని ఎలా చదవాలి, సమాధానాలను ఎలా రాయాలి అనే అంశాలపై విలువైన సూచనలు అందించారు. పదవ తరగతి విద్యార్థులు కూడా తమ అనుభూతులను వ్యక్తం చేస్తూ పాఠశాలలో గడిపిన రోజులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు గుర్తుగా ఒక జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాటలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని అలరించారు. ఉత్సాహం, ఆనందంతో నిండిన ఈ ఫేర్వెల్ కార్యక్రమం పాఠశాల విద్యార్థులందరికీ స్మరణీయంగా నిలిచింది.

# నూనె గింజల సాగు కిచెన్ గార్డెన్ పైన రైతులకు అవగాహన ఉండాలి

## మండల వ్యవసాయ అధికారిని నవ్య

**మంథని ప్రభాతవార్త :**

నూనె గింజల సాగు కిచెన్ గార్డెన్ పైన ప్రతి ఒక్క రైతుకు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారిని డాక్టర్ నవ్య అన్నారు. మంగళవారంమంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో మేలైన రకల సాగు, నానో ఫర్టిలైజర్స్ వల్ల లాభాలు, నూనె గింజల సాగు, ప్రకృతి వ్యవసాయం, కిచెన్ గార్డెనింగ్ మీద రైతులందరికీ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రెండు రోజులపాటు జరిగే ఈ అవగాహన కార్యక్రమం తొలిరోజు సూరయ్యపల్లెలో నిర్వహించగా రెండవ రోజు వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉద్యాన వన వైస్ ప్రిన్సిపల్ , సర్పంచ్ ఆర్ల నాగరాజు , ఉప సర్పంచ్ సూచిత, వ్యవ సాయ విస్తరణ అధికారులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.



# మంథని వార్త



# హిళా సంఘాలతో పాటు అర్హులైన వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## –మెప్మా సిఓ లావణ్య

**మంథని ప్రభాతవార్త:**



మహిళా గ్రూపులో ఉన్న వారితో పాటు మంథని ప్రాంతానికి చెందిన అర్హులైన వారు పలు రకాల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా ముందుకు రావాలని మంథని మున్సిపల్ మెప్మా సి ఓ లావణ్య తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను మహిళల కోసం నిరుద్యోగ యువకుల కోసం అమలు చేస్తుందని వీటి పైన చాలామందికి అవగాహన లేక వాటిని సద్వినియోగ పరచుకోలేక పోతున్నారని ఆమె తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు మంథని మున్సిపల్ పరిధిలో కూడా ఉన్నాయని తెలిపారు. వీటిలో బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, సీఎం సవానిధి, పీఎం విశ్వకర్మ, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ యువ వికాసం, ఉల్లాస వయోజన విద్య, ఇందిరమ్మ మైనారిటీ యోజన, రేవంతన్న కా షాహార, ఎన్ఎఫ్బి , మైనారిటీ, పిఎంజెజెబివై, పిఎంఎస్బివై, పిడబ్ల్యుడి సబ్సిడీ, బీసీ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్, అమృత మిత్ర, పార్కు మెయింటెనెన్స్, స్వచ్ఛ సర్వేక్షన్, షీ టీమ్స్, స్వయం సిద్ధ లాంటి పథకాలు అమలులో ఉన్నాయని వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అర్హులైన వారు ఈ పథకాల గురించి తెలుసుకోవాలనుకునే వారు మున్సిపల్ కార్యాలయంలో ఉన్న మెప్మా కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

# మంథని జేఎన్టీయూలో నూతన ఆడిటోరియం ను ప్రారంభించనున్న మంత్రి



**రామగిరి ప్రభాతవార్త:** మంథని జేఎన్టీయూ కళాశాలలో అకాడమిక్ బ్లాక్ టు లో నూతన ఆడిటోరియంను బుధవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 14 సంవత్సరాల తరువాత కళాశాలలో జరిగే పలు కార్యక్రమాలకు వస్తున్నారని, ఆయన చేతుల మీదుగా అకడమిక్ బ్లాక్ 2లో నూతన ఆడిటోరియంను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్ చాంబర్లో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆడిటోరియం ప్రారంభోత్సవం అనంతరం కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మంత్రి ఆదేశాలతో ప్రఖ్యాత కంప్యూటర్ దిగ్గజ సంస్థ టిసిఎస్ గత సంవత్సరం ఒప్పందం జరిగిందన్నారు. ప్రతి ఏటా వంద మంది విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి వీరికి ప్లేస్మెంట్ ఇవ్వడం జరుగుతుందని, మొదటి సంవత్సరం 97 మంది ఎంపికయ్యారని, వీరికి మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నారు. మంత్రి కళాశాల అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర విషయాలపై సమీక్ష నిర్వహిస్తారన్నారు. ముఖ్యంగా ప్రిన్సాపల్ అతిథిగృహం, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం, నూతన పరిపాలన భవనం, పెద్ద ఆడిటోరియ భవనం, సోలార ఏర్పాటు లాంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళుతామన్నారు. ఇట్టి కార్యక్రమాలకై అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సాపల్ ఎం ఉదయ్ కుమార్, పరిపాలనాధికారి సుమన్, అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఓదెల, ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామం లో మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 99 కార్యక్రమంలో భాగంగా పనులను పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ బిల్డింగు, శానిటేషన్ మొదలగు గ్రామంలో వివిధ పనులను పరిశీలించారు ప్రజా పాలల్లో భాగంగా గ్రామంలో శానిటేషన్ పై అధికారులు పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించి ప్రతి వాడలో రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్త చెదరని తొలగించి మురికి కాలువలను శుభ్రం చేయాలని ప్రజల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత పైనే ఆధారపడి ఉంటుందని శాలిటేషన్‌పై అధికారులు పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు పాలకవర్గానికి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి అనిల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య పాలకవర్గ సభ్యులు మాజీ సర్పంచులు గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# శిథిలమైన రహదారిపై విద్యార్థుల కష్టాలు

### మంత్రి చొరవ తీసుకుని రోడ్డు బాగు చేయించాలని వేడుకోలు



గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని వేనుగుమట్ల గ్రామానికి చెందిన విద్యార్థులు శిథిలమైన రహదారిపై రోజూ పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి దుస్థితిపై ఆవేదన వ్యక్తం చేస్తూ మంత్రి సారు మా రోడ్డును బాగు చేయించండి" అంటూ విద్యార్థులు వేడుకుంటున్న వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.వేనుగుమట్ల గ్రామానికి చెందిన సుమారు 40 మంది విద్యార్థులు ప్రతినిత్యం ఆటోలలో గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు చదువుకోవడానికి రాకపోకలు సాగిస్తున్నారు. అయితే గొల్లపల్లి మండల కేంద్రం నుంచి వెలుగుమట్లకు వెళ్లే ప్రధాన రహదారి దూలం గట్టు నుంచి వేనుగుమట్ల వరకు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రయాణం కష్టసాధ్యంగా మారిందన్నారురహదారి గుంతలతో నిండిపోవడంతో ఆటోలలో ప్రయాణించడం ప్రమాదకరంగా మారిందని, తరచూ వాహనాలు చెడిపోవడంతో పాటు విద్యార్థులు, వాహనదారులు ఆరోగ్య సమస్యలు కూడా ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో రహదారిని వెంటనే మరమ్మతులు చేసి బాగు చేయాలని కోరుతూ విద్యార్థులు వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని తక్షణమే రహదారి మరమ్మతు పనులు చేపించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎండపల్లిలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

కొవ్వొత్తులతో నివాళులు

ఎండపల్లి ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో మహానీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతిని కొవ్వొత్తులతో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు.కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, భారతదేశంలో మహిళా విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. మహిళలు చదువుకోవడం కూడా కష్టంగా ఉన్న కాలంలోనే ఆమె మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి సమాజంలో విద్యా చైతన్యం తీసుకువచ్చారని తెలిపారు. అణగారిన వర్గాల విద్య, మహిళా సాధికారత కోసం ఆమె జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మంతెన లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చందు



దాసరి కొమురయ్య, వార్డు మెంబర్ చెన్న సత్తయ్య, బొంగని నరేష్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బురగడ్డ శ్రీనివాస్, యాదవ సంఘం నాయకులు బైకని రవీందర్, దొనబండ శంకర్, మాజీ ఉపసర్పంచ్ నారా యణ స్వామి, అరుణ్, లచ్చయ్య, బొంగని తిరుపతి, దేవేందర్, శ్రీనివాస్, గంగాధరి నారాయణతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమం సందర్భంగా సమాజంలో విద్యా, సామాజిక సమానత్వం కోసం సావిత్రిబాయి పూలే చూపిన మార్గాన్ని కొనసాగించాలని నాయకులు ఆకాంక్షి ంచారు.

## నృసింహుడి హుండీ ఆదాయం రూ.51.20 లక్షలు



ధర్మపురి,ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించగా రూ. 51,20,748 ఆదాయం సమకూరింది. మిశ్రమ బంగారం 30 గ్రాములు, మిశ్రమ వెండి 4 కిలోల 100 గ్రాములు సమకూరాయి. దేవస్థానం ప్రాంగణంలో ఉదయం నుండి సాయంత్రం వరకు హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కరీంనగర్ సహాయ కమిషనర్ సుప్రియ, దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్, పాలకమండలి సభ్యులు బొల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, మందుల మల్లేష్,నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్, సమ్మెట తిరుపతి,ఒజ్జల సౌజన్య, స్వచ్ఛంద సేవకులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వెల్గటూర్ మండల క్రికెట్ విజేత ముత్తునూరు

### బహుమతులను ప్రధానం చేసిన సర్పంచ్ కవిత గోపీ

**వెల్గటూర్ ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెలగటూర్ మండలంలో గత 15 రోజుల నుండి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరిగినాయి ,ఉమ్మడి మండలం నుండి 24 జట్లు పాల్గొన్నాయి ,ఫైనల్ కు ముత్తునూర్ మొక్కట్రావుపేట్ జట్లు చేరుకున్నాయి ,ఫైనల్ మంగళవారం ఇరుజట్లు ఆడగా ముత్తునూర్ జట్టు విజేతగా నిలిచింది , విజేతగా నిలిచిన జట్టుకు స్థానిక సర్పంచ్ బండమీది కవిత గోపి , షీల్డ్ 8000 రూపాయలను , అందజేశారు రెండో బహుమతి మొక్కట్రావుపేట జట్టుకు స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మెరుగు నరేష్ షీల్డ్, 5000 రూపాయలను అందజేశారు, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ కేశవ్ గెలుచుకున్నాడు, క్రికెట్ పోటీలను నిర్వహించిన ఆర్గ నైజర్స్ వడ కాపురం రాజేందర్, కారకురి శ్రీధర్, విజయలకు మండల క్రికెట్ క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు



## లోత్తునూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం గొల్లపల్లి మండలంలోని లొత్తునూరు గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్‌లోని రేకుర్తి హాస్పిటల్ మరియు జగిత్యాల పార్థ హాస్పిటల్ వైద్యులు సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువా ల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాలకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను కొనియాడారు.ముఖ్యంగా అందత్వ నివారణే లక్ష్యంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు, చికిత్సలు అందించడం అభినందనియమని క్లబ్ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేయాలని సభ్యులకు సూచించారు.ఈ శిబిరానికి లొత్తునూరు మరియు పరిసర గ్రామాల నుండి మొత్తం 88 మంది హాజరై నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు వారిని పరీక్షి ంచి అందులో 33 మందికి శస్త్రచికిత్స అవసరం ఉన్నట్లు గుర్తించారు. వారికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించి కరీంనగర్‌లోని రేకుర్తి హాస్పిటల్‌కు తరలించినట్టు లయన్స్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు వడ్డగట్ల శంకర్ తెలిపారుశస్త్రచికిత్సలను బుధవారం ఉదయం నిర్వహించి, అనంతరం మరుసటి రోజున వారిని తిరిగి లొత్తునూరు గ్రామానికి చేర్చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వడ్లగట్ట శంకర్, ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల్ల శ్రీహరి, ప్రోగ్రాం చైర్‌పర్సన్‌గా పార్థ హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అంకం లక్ష్మణ్, ప్రసూతి, గర్భకోశ వ్యాధి నిపుణురాలు డాక్టర్ అంకం అరుణ, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,డి సి తాటిపాముల వినోద్ కుమార్, చార్టర్ ప్రెసిడెంట్



# ధర్మపురి వార్త

## బుగ్గారం ఇంచార్జి ఎంపిడివో గా వాసవి



బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల ఇంచార్జి ఎంపిడివో గా వాసవి మంగళ వారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత ఎంపిడివో సుమంత్ 45 రోజుల శిక్షణ కు వెళ్లిన సందర్భంగా బుగ్గారం ఇంచార్జి ఎంపివో గా పని చేస్తున్న వాసవి కి అదనంగా ఎంపిడివో బాధ్యతలు కూడా అప్పగిస్తూ ఈ నెల 7న ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అట్టి ఉత్తర్వుల ప్రకారం మంగళ వారం ఆమె ఇంచార్జి ఎంపిడివో గా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడారు. మండలంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోయి మండల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు కూడా మండలంలోని అన్ని గ్రామాలలో విజయ వంతం అయ్యేలా చూస్తానని తెలిపారు.

## బుగ్గారం వాసికి కళా రత్న నేషనల్ అవార్డ్



బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ విద్యావేత్త నక్క పోచ రాజయ్య అలియాస్ నక్క రాజు "కళా రత్న నేషనల్ అవార్డ్" కు ఎంపికయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ జారీ చేసిన ఇట్టి అవార్డ్ ఎంపిక పత్రం ను అవార్డుల సెలెక్షన్ కమిటి సభ్యుడు చుక్క గంగారెడ్డి మంగళ వారం నక్క పోచ రాజయ్య ( నక్క రాజు) కు అందజేశారు. ఈనెల 15 ఆదివారం ఉదయం తిరుపతిలో జరుగనున్న బహుజన సాహిత్య అకాడమీ 18వ జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ (అవార్డుల ప్రధానోత్సవ సభ) లో ఇట్టి అవార్డ్ ను అందజేయనున్నట్లు జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అట్టి ఎంపిక పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికే ఆధ్యాత్మిక ఉద్యమ కళాకారుడిగా పేరు ప్రఖ్యాతులు పొంది, విద్యారత్న జాతీయ అవార్డ్, నంది అవార్డు లతో పాటు డాక్టరేట్ కూడా సాధించిన నక్క పోచ రాజయ్య ( నక్క రాజు) నేడు "కళా రత్న నేషనల్ అవార్డ్" కు కూడా ఎంపిక కావడం పట్ల బుగ్గారం మండల ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు నక్క పోచ రాజయ్య ( నక్క రాజు) ను అభినందిస్తున్నారు.

## పెగడపల్లి గ్రామ మాల మహానాడు కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో మంగళవారం మాల మహానాడు పెగడపల్లి గ్రామ శాఖ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చాట్ల ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా కంకండ్ల రవికుమార్,ప్రధాన కార్యదర్శిగా మెరుగు విజయభాస్కర్, కార్యవర్గ సభ్యులుగా చాట్ల ఎర్ర నరసయ్య, సిగిరి సత్తయ్య, సిగిరి మల్లేశం, గరిగే సంజీవ్, మెరుగు మాణిక్యం, అరవింద్, కమలాకర్, బాలయ్య లను ఎన్నుకున్నారు.

## 10 విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

**గొల్లపల్లి, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న దృష్ట్యా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన స్థానిక వ్యాపారవేత్త కాలువ శ్రీనివాస్ యాదవ్ (వరలక్ష్మి కిరాణం) కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.విద్యార్థులు పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయాలని ఆకాంక్షిస్తూ ఈ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, పాఠశాల సిబ్బంది, వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్, చంద్రశేఖర్, మధు, లక్ష్మణ్, సందీప్, రవి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ కాదది స్మోక్ సిటీ ...!

◆డంప్ కంపు ◆కరీంనగర్ డంప్ యార్డ్ సెగలు..!
◆మెడి వెస్ట్ ఇక్కడే◆ ప్రజలు రోగాల పాలు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:





కరీంనగర్ నగరం పేరుకే స్మార్ట్ సిటీ.. కానీ ఆచరణలో మాత్రం ఖిస్మోక్ సిటీఖిగా మారుతోందా అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. నగరంలో ఉన్న డంప్ యార్డు నుంచి వెలువడుతున్న విషపూరిత పొగతో ప్రజల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారాయనే చర్చ కొనసాగుతుంది. కళ్ళ ముందు తగలబడున్న డంప్ యార్డు పొగతో కరీంనగర్ ప్రజలు అస్తవ్యస్తం అవుతున్నా అధికారులు మాత్రం అంటీ ముట్టనట్టు వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఓ వైపు జనాలు డంప్ యార్డు హటావో అంటూ ధర్నాలు, రాస్తా రోకోలు చేస్తూ, కనబడిన అధికారులు, నాయకులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. మరోవైపు సంబంధిత అధికారులు మాత్రం ఆమ్యామ్యాల మత్తులో కాదేది కాసులకు అనర్హం అనే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులకు మస్కా కొడుతూ, వారి హక్కు వదులుకోం అనే విధంగా మామూళ్లు వసూలు చేస్తూ కరీంనగర్ స్మార్ట్ సిటీ కాదిది స్మోక్ సిటీ అనే విధంగా మారుతున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు.

### మెడివెస్ట్ ఇక్కడే :

ముఖ్యంగా నగర ప్రజలకు వచ్చే సమస్య ఏంటని ఆరా తీస్తే ముందు వరుసలో ఉండే వాటిలో డంప్ యార్డు సమస్య మొదటి స్థానంలో ఉంటుందనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదేమో. అది చాలదు అన్నట్టు తూతూ మంత్రంగా వెయ్యి, రెండు వేలు జరిమానా విధిస్తూ మెడివెస్ట్ డంప్ యార్డుకు వస్తున్నా చూసి చూడనట్టు వదిలేస్తున్న ఘటనలు కోకొల్లలు అనే ఆరోపణలు లేకపోలేదు. కాలం చెల్లిన మందులు, సర్జికల్ మాస్కులు, తదితరాలు డంప్ యార్డులో పారవేయడంతో వచ్చే దుర్వాసనకు ప్రజల ఆరోగ్యం గాలిలో దీపంలా మారుతుందనే ఆవేదన వ్యక్తం అవుతుంది. పై పెచ్చు మధ్య మధ్యలో మంటల వల్ల వచ్చే పొగతో నేరుగా ప్రజలు ఆసుపత్రిపాలై అంతుచిక్కని వ్యాధులతో అల్లాడుతున్న ఘటనలు స్మార్ట్ సిటీలో అక్కడక్కడా బయటపడుతున్నట్టు సమాచారం. ఒకవైపుఅధికారులు ఎందుకు ఒత్తిడి చేస్తున్నారో తెలియక క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న కార్మికులు బాధలు పడుతున్న ఘటనలు, మరోవైపు అధికారుల ఉక్కు పాదాల కింద నలిగిపోతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

### అంతు చిక్కని రోగాలు :

డంప్ యార్డులో మెడివెస్ట్ కనీసం రోజుకొకటి వస్తున్నట్టు వినికిడి. స్వచ్ఛ ఆటోలు కూడా దొంగ చాటుగా మెడివెస్ట్ తీసుకొస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి కాలం చెల్లిన మందులు, రోగుల రక్తంతో తడిచిన సిరంజిలు, కాటన్, ఇతర సర్జికల్ వేస్ట్ మంటల్లో కాలి ప్రజల ఊపిరితిత్తులలోకి నేరుగా వెళ్ళడంతో డంప్ యార్డు చుట్టుప్రక్కల నివాసితులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న ఘటనలు లేకపోలేదు. చిన్నపాటి సమస్యలకే వారాలు, నెలలు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ వారి విలువైన ఆరోగ్యం, సమయం కోల్పోతూ కూడబెట్టిన ఆస్తులను కూడా పోగొట్టుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా నేరుగా మున్సిపల్ కమీషనర్ కలుగచేసుకుంటేనే సమస్య పరిష్కారం అవుతుంది తప్ప, ఎవరు ఉన్నా పట్టనట్టే వ్యవహరిస్తున్నారని డంప్ యార్డు బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు చేపట్టి, డంప్ యార్డు బాధితులకు కనీస న్యాయం చేయాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ప్రజా ప్రభుత్వంలోనే రైతులకు మేలు

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

## రైతులకు 1 కోటి 11 లక్షల సబ్సిడీతో యంత్రాల పంపిణీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వంలోనే రైతులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మార్కెట్ ఆవరణలో వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను రైతులకు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. 103 యూనిట్ల పంపిణీలో భాగంగా తొలి విడతగా 1 కోటి 11 లక్షల సబ్సిడీతో 63 మంది లబ్ధిదారులకు యంత్రాలను అందించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. రోడ్లపై నడిచే కేజీ వీల్స్ ట్రాక్టర్లకు పట్టీలు ఉండాలని, లేనిపక్షంలో మొదటిసారి 5 వేలు, రెండోసారి 10 వేల జరిమానా విధిస్తామని,



మూడోసారి బండిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, మాజీ జడ్పీటీసీ గోపగాని సారయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, డిఏఓ శ్రీనివాస్, ఎడిఏ శ్రీనాథ్, మార్కెట్ చైర్మన్లు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఏఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# కొండగట్టుకు బండి సంజయ్ మహా పాదయాత్ర

## బీజేపీ సీనియర్ నేతల భేటీ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరిట ఈనెల 14న తలపెట్టిన "మహా పాదయాత్ర"కు మేము సైతం అంటూ బీజేపీ శ్రేణులు తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా "అంజన్న ఆశీర్వాద యాత్ర" సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై మంగళవారం కరీంనగర్ లో బీజేపీ నాయకులు సమావేశమయ్యారు. బీజేపీ సీనియర్ నేత డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల ఇంఛార్జీ భండారి శాంతికుమార్, మోహన్ రెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపీ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 14న చేపట్టే "అంజన్న ఆశీర్వాద యాత్ర"లో ఎదురైన సమస్యలపై చర్చించారు. అందులో ప్రధానంగా 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు జరుగుతున్నందున....పాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు వినతి పత్రం అందజేయాలని నిర్ణయానికి వచ్చారు. అదే సమయంలో 14న (శనివారం) ఉదయం 6 గంటలకే మహాశక్తి ఆలయానికి చేరుకునేలా మీడియా, సోషల్ మీడియా వేదికగా ప్రతి ఒక్కరికీ సమాచారం ఇవ్వాలని తీర్మానించారు. అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు, బీజేపీ శ్రేణులు, కాషాయ దళం తరలి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఇప్పటికే కరీంనగర్ లోని "మేం కూడా పాల్గొంటాం" అంటూ పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు, హిందుత్వ వాదులు, భక్తమండళ్ల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యుల నుండి ఫోన్లు వస్తున్నాయని స్థానిక కార్పొరేటర్, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ సమావేశంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి, శాంతి కుమార్ మాట్లాడుతూ 'అంజన్న ఆశీర్వాద యాత్ర"లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి అడుగులో అడుగు వేసే అవకాశాన్ని కల్పించేలా ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల అధ్యక్షులను కోరారు. దాదాపు 40 కి.మీల మేరకు కాలి నడకన వెళ్లి కొండగట్టు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. మరోవైపు నూతన ప్రజాప్రతినిధులతో కలిసి బండి సంజయ్ పాదయాత్రకు వస్తుండటంతో...ఆయా గ్రామాల్లోని, కాషాయ కార్యకర్తలు, హిందుత్వ వాదుల్లో జోష్ నెలకొందనీ తెలిపారు...




# యూనియన్ బ్యాంక్ మేనేజర్ దర్బార్

- కస్టమర్లపై దురుసు ప్రవర్తన
- బ్యాంకు అధికారి తీరుపై ఖాతాదారుల గర్జన
- సర్వీస్ అట్టడుగు.. సమస్యలు మెండు
- యూనియన్ బ్యాంక్ సాకుల నిలయం
- జీతం కారకులు కస్టమర్లకే చుక్కలు
- మేనేజర్‌ను కచ్చితంగా మార్చాల్సిందే




**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో మేనేజర్ వ్యవహరిస్తున్న తీరుపై స్థానిక ఖాతాదారుల నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. బ్యాంకుకు వచ్చే కస్టమర్ల పట్ల సదరు అధికారి అత్యంత దురుసుగా ప్రవర్తిస్తూ, అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. సాధారణ ప్రజల లావాదేవీల వల్లే బ్యాంకు మనుగడ సాగుతుందని, వారి ద్వారానే వేతనాలు పొందుతున్నారనే కనీస స్పృహ లేకుండా, మర్యాద ఇవ్వకుండా మాట్లాడుతున్నారని రైతులు, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేనేజర్ వైఖరి ఒకవైపు ఇలా ఉంటే, బ్యాంకు సేవలు సైతం రోజురోజుకూ అధ్వాన్నంగా తయారవ్వడం గమనార్హం. ప్రతి చిన్న పనికి గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని, సర్వర్ సమస్య అని ఒకసారి, ప్రింటర్ పనిచేయడం లేదని మరోసారి సాకులు చెబుతూ కస్టమర్లను కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే పేద కస్టమర్లకు ఈ సాంకేతిక ఇబ్బందుల వల్ల తీవ్ర సమయం వృథా కావడంతో పాటు ఆర్థిక భారమూ పెరుగుతోంది. విధి నిర్వహణలో బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రస్తుత మేనేజర్‌ను వెంటనే ఇక్కడి నుండి బదిలీ చేయాలని, అలాగే బ్యాంకులో మెరుగైన మౌలిక వసతులు కల్పించి సేవలలో వేగం పెంచాలని ఖాతాదారులు ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం, ఉన్నత స్థాయి అధికారులు స్పందించి జూలపల్లి యూనియన్ బ్యాంక్ పరిస్థితిని చక్కదిద్దాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

### బాధ్యతారాహిత్యమైన అధికారుల వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్**



జూలపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ విధి నిర్వహణలో ప్రదర్శిస్తున్న తీవ్ర నిరక్ష్య ధోరణి ఉపేక్షించేది కాదు. ప్రజల సమస్యలపై కనీస బాధ్యత లేకుండా పొంతన లేని సమాధానాలు చెబుతూ కాలయాపన చేయడం బ్యాంక్ మేనేజర్ అసమర్థతకు నిదర్శనము. ఇలాంటి బాధ్యతారాహిత్యమైన అధికారుల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నాను.

### మేనేజర్‌ను బదిలీ చేయాలి

**-యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్**



తక్షణమే ఈ మేనేజర్‌ను వేరే బ్రాంచ్‌కు బదిలీ చేసి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా బ్యాంకింగ్ సేవలు పారదర్శకంగా ఉండాలి. వారి జీతానికి కారకులైన వినియోగదారులపై ఈ వైఖరి సిగ్గులేని చర్య.

### నిర్లక్ష్యపు సమాధానాలు వ్యవహరిస్తున్నాడు

**-శాతాల్ల కాంతయ్య కుమ్మరికుంట**



రైతుగతంలో నేను కూడా సమస్యను సంబంధిత బ్యాంక్ మేనేజర్ ద్వారా ఎదుర్కొన్నాను. నిరక్ష్యపు సమా ధానాలు, చులకన భావంతో అవమానించాడు. ఇలాంటి మేనేజర్‌ను తక్షణమే మరో బ్రాంచికి తరలించాలి.

# నాలుగు కార్మిక నియమావళులు అమలు చేయొద్దు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని పరిధిలోని బొగ్గు గనుల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక నియమావళులను అమలు చేయొద్దని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రామగుండం ప్రాంత కమిటీ ఆధ్వర్యంలో గనుల అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రామగుండం ప్రాంత కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు అమలులో ఉన్న ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు కొత్త కార్మిక నియమావళులను తీసుకొచ్చిందన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,నోటు పుస్తకాలు పంపిణీ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;
జమ్మికుంట మండలంలోని వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత వావిలాలలో



పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి వారికి పరీక్ష పాడ్లు, నోటు పుస్తకాలు బాసర సరస్వతి మాత పూజ చేయించిన పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో వావిలాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, వావిలాల మాజీ ఎంపీటీసీ బొమ్మకంటి మహీంద్రాచారి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికుల నిరసన.

### ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలి: కార్మికులు..

కమలాపూర్: ప్రభాత వార్త.
మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలో కమలాపూర్ మండల గ్రామ పంచాయితీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి కొన్ని డిమాండ్లు పెట్టారు. మండల యూనియన్ అధ్యక్షుడు శనిగరపు పురుపోత్తం మాట్లాడుతూ, ప్రభుత్వం తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని



కోరారు. ప్రతీ నెల గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించాలని, కనీస వేతనం నెలకు 26000/ రూపాయలు చెల్లించాలని, అసెంబ్లీ సమావేశంలో మాకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ఉద్యోగ భద్రత మరియు ప్రమాద భీమా కల్పించాలని, ప్రమాదంలో చనిపోయిన కార్మికుడికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్ ని అడ్డుకుంటామని తెలియపరిచారు., ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఇసంపెల్లి ఐలయ్య, ఒసుకుల రమేష్, పుల్ల రమాదేవి, పుల్ల రమ, గీత, స్వరూప, సునీత, కవిత, జిల్లా అధ్యక్షులు మాట్ల భాస్కర్, సుశీల, మందరాజు, శ్రీదేవి, స్వరూప, శ్రీకాంత్, సంతోష్, మరియు ఇతరులు పాల్గొన్నారు. కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.

## వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం.....

### మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 6వ, 7వ, 21వ వార్డులలో మున్సిపల్ ఛైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు పర్యటించి, వార్డులలో ఉన్న సమస్యలను వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో నెలకొన్న శానిటేషన్, ఎలక్ట్రీషన్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు, ఏఈ వికాస్, టిపిఎస్ రాజ్ కుమార్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ లతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు కాటమ య్య రక్షణ కవచాలు ఎంతో శ్రేయస్కరం....సర్పంచ్.

వీణ వంక,ప్రభాత వార్త:
ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచాలు ఎంతో శ్రేయస్కరమణి గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ అన్నారు. బి సి కార్పొరేషన్ ద్వారా మండలములో 100 మంది గీత కార్మికులకు రక్షణ మోకులు మంజూరీ, కాగా ఎక్సైజ్ శాఖ సౌమ్య ఆధ్వర్యములో మోకులను పంపిణీ ఏర్పాటు చేయగా దీనికి గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన, ఉప సర్పంచ్ తాళ్ళపెల్లి మహేష్, మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్ లు గీత కార్మికులకు అందజేశారు. కాటమయ్య రక్షణ మోకులను ఎలా ఉపయోగించూకోవా లో కార్మికులకు అవగాహన కల్పిస్తూ ,తాటి చెట్టు పై ఎ లా ఎక్కా లో ,ఎలా దిగా లో అనే అంశంపై శిక్షకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది ,శిక్షకులు అంజి గౌడ్, తిరుపతి గౌడ్, స్వామి గౌడ్, మండల గౌడ సంఘం కులస్థులు పాల్గొన్నారు.



## కమలాపూర్ లో, డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ.

### .డ్రగ్స్ మహమ్మారికి చెక్ పెట్టండి, జీవితాన్ని సార్థకం చేసుకోండి...ఈగల్ టీం డిఎస్పి ఉపేందర్,

కమలాపూర్: ప్రభాత వార్త.
తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ కి అడ్డుకట్ట, డ్రగ్స్ నిర్మూలన తెలంగాణ మార్చాలనే నినాదంతో కమలాపూర్ మండలంలోని, కమలాపూర్, మర్రిపల్లి గూడెంలో కాకతీయ విద్యాలయం నందు, శనిగరంలో రైతు వేదిక యందు, ఉప్పల్ గ్రామంలో గర్ల్స్ హై స్కూల్,లో పోలీసు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ లోని కమ్యూనిటీ హాల్లో కమలాపూర్ పోలీసు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఈగల్ టీం డిఎస్పి ఉపేందర్, మాట్లాడుతూ, డ్రగ్స్ అనేది ప్రస్తుత రోజుల్లో పెనుభూతంగా మారి విద్యార్థుల జీవితాలని నాశనం చేస్తుందని, దానివల్ల జరిగే అనర్థాన్ని వివరించారు. డ్రగ్స్ వల్ల శారీరకంగా, మానసికంగా క్షీ ణిస్తారని, కుటుంబ సభ్యులతో సంబంధాలు దెబ్బతింటాయని, చివరికి జీవితం నాశనం అవుతుందని వివరించారు. డ్రగ్స్ మహమ్మారికి చెక్ పెట్టి జీవితాన్ని సార్థకం చేసుకోండి అని అన్నారు. పిల్లలని డ్రగ్స్ నుంచి ఎలా దూరంగా ఉండాలని తల్లిదండ్రులకి, స్కూల్ యాజమాన్యానికి, ప్రజలకి తెలిపారు. ఇట్టి ప్రోగ్రాంలో కమలాపూర్ సీఐ నవీన్, కమలాపూర్ ఎస్సై దిలీప్, కమలాపూర్ సర్పంచ్ సతీష్, పిహెచ్సి డాక్టర్స్, స్కూల్ ప్రిన్సిపల్, అగ్రికల్చర్ ఆఫీసర్స్, మండల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, ఆయా స్కూల్ ప్రిన్సిపాల్ లు, రామ్మూర్తి, వాణి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్టి ప్రోగ్రాం డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా ర్యాలీ నిర్వహించి, కమలాపూర్ మార్కెట్ దగ్గర మానవహారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా యువతకి వాలీబాల్ కిట్స్, క్రికెట్ కిట్స్ ని, బహుమతులుగా ఇచ్చి డ్రగ్స్ నుంచి దూరంగా ఉండాలని యువతకి సూచించారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని, డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు తెలియజేయాలని పోలీసులు కోరారు.



## పెద్ద చెరువు లోకి నీటిని నింపి.... రైతులను ఆదుకోవాలి.

వీణవంక,ప్రభాత వార్త:
వీణ వంక మండలం కేంద్రములో పెద్ద చెరువు తూము ను నాలుగు సంవత్సరాల నుండి మరమ్మతు చేయకపోవడంతో ఆయకట్టు రైతులకు సాగునీరు సక్రమంగా అందకుండా పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే సాగు నీరందించి ఆదుకో వాలని సోమవారం హుజురాబాద్ నీటి పారుదల డి ఈ ఈ కి రైతులు నీల మొండయ్య, రాంపెల్లి రాములు, రవీందర్, సమ్మయ్య, రంజిత్, శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం... ..

### పదవ తరగతి దశ విద్యార్థుల జీవితానికి ఒక కీలక మలుపు....

### .ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు..

.జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;
జమ్మికుంట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 10వ తరగతి విద్యార్థులతో 9వ తరగతి విద్యార్థులకు ఉన్న తీపి జ్ఞాపకాలను ఒకరికి



ఒకరు పంచుకున్నారు. వీడ్కోలు సమావే సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాదం సురేష్ బాబు మాట్లాడుతూపదవ తరగతి దశ జీవితానికి ఒక కీలక మలుపు దశ అని విద్యార్థులకు హితోపదేశం చేశారు. మార్చి 14 నుండి జరుగబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు అందరూ హాజరై వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్ఠితలు తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక జమ్మికుంట మండల ఇన్ చార్జి విద్యా శాఖ అధికారిణి మంథని హేమలత హాజరై విద్యార్థులు అందరూ తాము ఎంచుకున్న రంగంలో ఆరితేరి తమ జీవితానికి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్యతో పాటు సత్ప్రవర్తన అలవరుచుకొని జీవితాన్ని ఆనందమయంగా గడపాలని సూచించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో ఉర్రూతలూగించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, భోధనేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆయిల్ పామ్ తోటలను సందర్శించిన ఉద్యాన అధికారి

గొల్లపల్లి, ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో ఉద్యాన అధికారి అర్చన ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతుల తోటలను సందర్శించారు. రెండు నుంచి మూడు నెలల్లో గెలలు రాబోయే తోటలను పరిశీలించి ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు. ఫ్యాక్టరీ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు గెలలను కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగుకు వివిధ రకాల సబ్సిడీలు అందిస్తున్నామని, ఒక ఎకరానికి దాదాపు రూ.50 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని వివరించారు. ఈ సంవత్సరం రెండు మూడు నెలల్లో కోతకు సిద్ధంగా ఉన్న తోటలను రైతులకు క్షేత్ర సందర్శనకు తీసుకెళ్లే యోచనలో ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి వంశీకృష్ణ, డ్రిప్ సిగ్నెట్ కంపెనీ ప్రతినిధి దేవేందర్ రెడ్డి, కుమార్ కంపెనీ డీసీఓ సురేష్, లోహియా ఫీల్డ్ ఆఫీసర్ సంజీవ్, రైతులు నోముల స్వామి రెడ్డి, మునీందర్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ అసత్య ప్రచారాలు మానుకోవాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ కేటీఆర్ కాంగ్రెస్ నాయకుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతిసె విదంగా మాట్లాడితే సాహించేది లేదు అని అన్నారు.ప్రజా పాలనను చూసి కేటీఆర్ కండ్లు మండుతున్నాయి అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై కేటీఆర్ ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు.అబద్దపు మాటలు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు.రైతులను ఆగం జేసి రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమలు చేశామంటూ చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు.నియోజకవర్గ ఎంఎల్ఏ గా రైతులకు అండగా ఉండే పరిస్థితి లేదు అని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని అన్నారు. అనంతరం ఇందిరమ్మ కాలనీ సర్పంచ్ గడ్డం రచన మాట్లాడుతూ మేము బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు సోమవారం సభలో ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడడం హాస్యాస్పదం అని అన్నారు.కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలం పార్టీ మారే ప్రసక్తే లేదు అని స్పష్టం చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి, టోనీ ల సహాయసహకారంతో సర్పంచ్ గా గెలిచి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నాం అని అన్నారు.ఈ పాత్రికేయ సమావేశం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,సర్పంచ్ లు గడ్డం రచన,గాథగొని సాగర్ గౌడ్,రెడ్డి మల్ల సదానందం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎట్టి రెడ్డి శ్రీనివాస్,ఆరేపల్లి బాలు నాయకులు లింగాల భూపతి,బైరినేని రాము, మునిగిల రాజు,గడ్డంచోటు,ఉపసర్పంచ్ యాస సందీప్,గ్రామ శాఖ అధ్యక్షులు,ఇందిరా నగర్ గ్రామ పంచాయతీ పాలక వర్గం,మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఉగాది పండుగను ఘనంగా నిర్వహించుకోవాలి

ధర్మపురి,ప్రభాతవార్త.



భారతీయులకు నూతన సంవత్సరం ఉగాది పండుగతో ప్రారంభమవుతుందని, ఉగాది పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవ సమితి ఇందూ జ్ఞాన వేదిక లక్షెట్టిపేట, కొడిమ్యాల కమిటీల సభ్యులు స్థానికులకు వివరించారు. ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో మంగళవారం సదరు కమిటీ సభ్యులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ,ఆచార్య ప్రబోధనంద యోగేశ్వర స్వామి రచించిన 100 ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలు,భగవద్గీత గ్రంథాల సారాంశాన్ని గ్రామ ప్రజలకు వివరించారు. రాబోయే ఉగాది పండుగ గొప్పతనం గురించి శాస్త్రబద్ధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కమిటీల సభ్యులు రాజు, రాజు రవి, మహేష్, రవళి, రశ్మిత, పద్మ,, ప్రసాద్ సందీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామపురంలో దొంగల హల్‌చల్

మినీ ఏటిఎం సెంటర్ లో చోరీ



**అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 10;**సీతారామపురం గ్రామంలో దొంగలు సోమవారం రాత్రి హల్ చల్ చేశారు.గ్రామానికి చెందిన నిమ్మల మంజుల (తెల్లకుల వీరమ్మ)కు చెందిన తేజ మినీ ఏటీఎం సెంటర్లో చోరీ చేశారు, ఈ ఘటనలో సుమారు 2 తులాల బంగారం,15 తులాల వెండి మరియు 15,000 రూపాయల నగదు దొంగలు అపహరించినట్లు ఏటీఎం సెంటర్ నిర్వాహకులు తెలిపారు.

## పశువులకు గాలికంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ ప్రారంభం

**గొల్లపెల్లి, ప్రభాతవార్త :** గొల్లపెల్లి మండలంలోని చిల్వకోడూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భీమ సంతోష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, చిల్వకోడూరు గ్రామ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్, గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువులకు వచ్చే గాలికంటు వ్యాధిని నివారించేందుకు రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్, గ్రామ ఉపసర్పంచ్ దీటి మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య, మాజీ సర్పంచ్ రెవెళ్ళ సత్యనారాయణ, దాసరి నారాయణ, కందుకూరి శ్రీనివాస్, వార్డు సభ్యులు తాండ్ర స్వామి, కంపెల్లి మనీషా శ్రీకాంత్, చిల్వకోడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండి బుజ్జన్న, మాజీ ఫాక్స్ డైరెక్టర్ సికింకంతం నాగయ్య, నడిపి గంగయ్య, ముద్దం సాయికుమార్, కడ మొగిలి, వెటర్నరీ సిబ్బంది గంగాధర్, రాజశ్రీ, శ్రీకాంత్, రవి, రమేష్, నిశాంత్, నర్సయ్య తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలని సి ఎస్ రామకృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి,ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ కార్యదర్శి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మున్సిపల్ మరియు పట్టణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జగిత్యాల ఐ డి ఓ సి నుండి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు...ఈ సందర్భంగా ప్రభుత్వ సి.ఎస్ రామకృష్ణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను మార్చి 06 తేది నుండి జూన్ 12 తేది వరకు సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు.మొదటగా మార్చి 06వ తేదీ మార్చి 12వ తేదీ వరకు ప్రత్యేకంగా పారిశుధ్య కార్యక్రమాలు మరియు ఫైళ్ల క్లియరెన్స్‌పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత శుభ్రత మరియుపారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచడం, పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా పరిపాలనలో పారదర్శకత పెరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని ఇదే స్ఫూర్తితో కొనసాగించాలని పేర్కొన్నారు. అలాగే మార్చి 12వ తేదీన పట్టణ మరియు గ్రామ స్థానిక సంస్థలకు ఎన్నికైన కార్పొరేషన్ చైర్మన్లు కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు మరియు సర్పంచ్ లకు జిల్లా స్థాయిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పట్టణ మరియు గ్రామ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, చట్టాలు విధులు మరియు బాధ్యతలు అలాగే అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలు విధానం గురించి అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక సంస్థల ప్రతినిధుల చురుకైన భాగస్వామ్యం అవసరమని, కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమం ఇచ్చామని మరియు ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనులకు పట్టణ మరియు గ్రామ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు చట్టాల పైన పరిపాలన పైన మంచి అనుభవం మరియు బలమైన పునాది పడుతుందని తద్వారా వచ్చే ఐదు సంవత్సరాలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే అవకాశం దొరుకుతుందని అన్నారు.అదేవిధంగా 10 ప్రధాన అంశాల కింద వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శాఖకు స్పష్టమైన లక్ష్యాలను నిర్ణయించి, వాటిని నిర్దిష్ట కాలపట్టిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఈ 10 అంశాలకు సంబంధించి పూర్తిస్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించి ఇవి పూర్తిస్థాయిలో పకడ్బందీగా అమలు అయ్యేలా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు వివిధ స్థాయిల ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అలాగే శిక్షణ జరిగే చోట అన్ని రకాల మౌలిక సదుపాయాలు భోజన వసతి, త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని, రంగాల్లో నిపుణులను మరియు టిఓటిలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్లను కోరారు. శిక్షణలో భాగంగా పంచాయతీరాజ్ పట్టణాభివృద్ధి విద్య వైద్యం ఆరోగ్యం పర్యావరణం వంటి పది అంశాల పైన అలాగే స్థానికంగా ఎదుర్కొనే అంశాల పైన పూర్తి స్థాయిలో ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించాలని సూచించారు.

## సిపీఎస్ రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదు

సిపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ

ఘనంగా జరిగిన సిపీఎస్ ఉద్యమ సన్నాహక సమావేశం




**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త** సిపీఎస్ రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదని సిపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఐ ఎం ఏ హాల్ వేదికగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టి ఎస్ సి పి ఎస్ ఇ యు )ఆధ్వర్యంలో నిర్వహించిన "సిపీఎస్ ఉద్యమ సన్నాహక సమావేశం" జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన టి ఎస్ సి పి ఎస్ ఇ యు రాష్ట్ర అధ్యక్షులు జి. స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ హాజరయ్యారు.రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ, సిపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల సామాజిక భద్రత గాలిలో దీపంలా మారిందని ధ్వజమెత్తారు.ఉద్యోగుల కష్టార్జితాన్ని రిస్కుతో కూడిన షేర్ మార్కెట్లలో పెట్టుబడిగా పెట్టి, రిటైర్మెంట్ తర్వాత వారిని రోడ్డున పడేయడం దారుణమని మండిపడ్డారు.సిపీఎస్ ఉద్యోగులందరు ఏకం కావాలని,సభ్యత్వ నమోదు ఆరంభించామన్నారు. జిల్లాలో ప్రతి సి.పి.ఎస్ ఉద్యోగి సంఘంలో సభ్యత్వం పొంది, వ్యవస్థను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్ ) అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ మాట్లాడుతూ, సిపీఎస్ ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత అటు సర్వీస్ పెన్షన్ లేకపోవడం, ఇటు వైద్య సదుపాయం కోసం (ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్) వర్తించకపోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి జిల్లాలోని విద్య, రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ తదితర అన్ని విభాగాలకు చెందిన వందలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలివచ్చారు.అనంతరం జిల్లా అధ్యక్షులు సంజీవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ కోశాధికారి లక్ష్మీ ్మ నారాయణ గారినికమిటీ ను ఎన్నుకున్నారు. సిపీఎస్ రద్దు కోరుతూ అందరూ ముక్తకంఠంతో నినదించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డా. బాబు మాట్లాడుతూ,పాత పెన్షన్ సాధన కోసం చేసే ఏ పోరాటానికైనా తాము సిద్ధమన్నారు.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నిసర్ ఆహ్మద్, రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి నాయకులు పై దాడి చేయడం సరైంది కాదు

చందుర్తి ప్రభాతవార్త:

బీజేపీ నాయకుని పై ప్రజా ప్రతినిధి దాడి చేయడం సరైంది కాదని చందుర్తి మండల బిజెపి అధ్యక్షులు మొకిలే విజేందర్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల గ్రామంలో సోమవారం రాత్రి జెండా గద్దె నిర్మాణం అంశంలో గ్రామ ఉపసర్పంచ్ బిజెపి నాయకుడు పై దాడికి పాల్పడడం పట్ల మండల బిజెపి నాయకులు మంగళవారం సనుగుల గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి పార్టీ జెండా ఎక్కడైతే కడదామని నిర్ణయించుకున్నామో అక్కడే కట్టే తీరుతామన్నారు. దాడికి పాల్పడిన ఉప సర్పంచ్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.ఇలాంటి ఘటనలు మళ్ళీ మళ్ళీ జరిగితే ఉపేక్షి ంచేది లేదని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, సర్పంచ్ లు నరాగుల గంగ స్వామి, ఉరడి నరేష్ ఉపాధ్యక్షులు గడికొప్పుల జీవన్ తిరుమల్ రెడ్డినాయకులు చిర్రం తరుపతి, చిలుముల హనుమయ్య చారి,ఆది రవి,లింగారావు, చింతకుంట సాగర్, పెరుక రంజిత్, మహేందర్,ఎగొలపు గణేష్ గౌడ్, బూర్ల రెడ్డి, మేడుదుల గోపాల్ , దుంపేట లక్షి ్మ నారాయణ,గంగిపెళ్ళి మల్లేశం,యాస వేణు, మోకేనపెళ్ళి సురేష్, మోకేనపెల్లి మల్లేశం,పిట్టల శ్రీను,పిట్టల చిరంజీవి,బర్కం శ్రీను,ఎగొలం మధుకర్, మారుపాక దేవయ్య, మారు శశిపల్ రెడ్డి ,ప్యటల రాజు, తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**చందుర్తి ప్రభాత వార్త** పశువుల సంరక్షణకు పెంపకందారులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆద్వర్యంలో పాల కేంద్రం ఆవరణలో మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పాల కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో ఎన్ని పాడి పశువులు ఉన్నాయి? ఎన్ని లీటర్ల పాలు వస్తాయి? ఎక్కడ విక్రయిస్తారు అనే వివరాలను పాల కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామంలో కొనసాగుతున్న పనులపై ఆరా తీశారు. అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రోగాల బారిన పడిన పాడి పశువులు పాలు తక్కువ ఇస్తాయని వివరించారు. పాలు ఎగుమతుల పై ఆ ప్రభావం పడుతుందని స్పష్టం చేశారు. పెంపకందారులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. పెంపకందారులు తమ జీవాల ఆరోగ్య సంరక్షణ, ఆర్థికంగా నష్ట పోకూడదనే ఉద్దేశంతో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా వేయిస్తుందన్నారు. పెంపకందారులు ముందస్తుగా టీకాలు వేయించి.. ఆ రోగాల బారి నుంచి తమ జీవాలను రక్షించాలని సూచించారు. అన్ని పాడి పశువులు, ఎద్దులు, దూడలకు పశువుల పెంపకందారులు, రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, జిల్లాలో 97 వేల జీవాలు ఉన్నాయని, పశు వైద్య డాక్టర్లు, సిబ్బంది26టీమ్ లుగా ఏర్పడి వచ్చే నెల ఏప్రిల్ 9వ తేదీ వరకు టీకాలు వేస్తారని తెలిపారు.

## చందుర్తిలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**చందుర్తి ప్రభాతవార్త** భారతదేశ మొట్టమొదటి తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిపారు, ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి ముఖ్య అతిథులుగా హాజరై సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను వివరించారు, సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో చందుర్తి సర్పంచ్ పులి సత్యం గౌడ్, ఏఎంసీలు డైరెక్టర్ కరీం ఈసారి శ్రీనివాస్ నాయకులు వెంకటేష్,, చంటి ప్రసాద్, వేణు, అంజయ్య , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడన్నల సంక్షేమం కోసం కృషి చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



గౌడ సంఘ సభ్యుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిదురు గోవర్ధన్ గౌడ్, బుర్ర నారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. మండలములోని జంగం రెడ్డిపల్లె శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి ఫంక్షన్ హాల్‌లో మండల కన్వీనర్ గజ్జెల రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన గౌడ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమములో పాల్గొన్న వారిని గౌడ సభ్యులు ఘనంగా సన్మానించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలనతో సమావేశం ఆరంభించారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులను సంఘ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగి రాజకీయ,సామాజిక రంగాలలో అభివృద్ధి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల విజయ్,ఓల్లాల రజిత వెంకటేష్,జిల్లా కోశాధికారి మూషణం తిరుపతి గౌడ్, అంజయ్య గౌడ్,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,నాయకులు జితేందర్ గౌడ్, వెంకన్న,బాల గౌడ్,నరేష్,పుష్పలత, రవీందర్ గౌడ్,ముత్యం అమర్ గౌడ్,కొయ్యడ భాస్కర్,దొడ్ల దేవేందర్ గౌడ్,బండారి శ్రీనివాస్ గౌడ్,నాయిని తిరుపతి గౌడ్,ముంజ భాస్కర్,గుండ రవి,కొమిరె లక్ష్మణ్ గౌడ్,నారాయణ,నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్,నాయిని రమేష్ గౌడ్,మండల గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తుమ్మడి హెట్టి వద్ద బ్యారేజ్ నిర్మించాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**తుమ్మడి హెట్టీ వద్ద బ్యారేజ్ నిర్మించి మేడిగడ్డను పునరుద్ధరిస్తే తెలంగాణలో 80 శాతం వరకు తాగు నీటి కొరత లేకుండా ఉంటుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మంగళవారం మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూఉత్తర తెలంగాణ సస్య శ్యామలం చెందేందుకు గోదావరి దిగువన వృధాగా పోతున్న నీటిని ఉపయోగించుకునేందుకు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తుమ్మడిశెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించాలని పలుసార్లు పరిశీలించారని పేర్కొన్నారుప్రాణహిత నది నీటి హక్కును వినియోగించుకునేందుకు తుమ్మడి హేటి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపట్టేందుకు కాలువలు కూడా నిర్మించారు అన్నారు.హైదరాబాద్, రంగారెడ్డి కి కూడా త్రాగునీరు, పారిశ్రామిక అవసరాలకు వినియోగించుకునేందుకు ఎంతో అవసర గా ఉంటది అన్నారుతుమ్మడి హేటి వద్ద టెండర్ దశలోనే నిలిచిపోయింది.2023 అక్టోబర్ లో 7వ బ్లాక్ వద్ద కుంగి పోవటంతో నీటిని తరలించే అవకాశం లేకుండా పోయింది అన్నారు

## ఇఫ్తార్ విందులో పాల్గొ ఎం ఎల్ ఎ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ మంగళవారం రోజ నామా ఐతిమాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫజల్ బేగ్ నివావిసంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫజల్ బేగ్ ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ మరియు హరి చరణ్ రావును శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జమాత్ఎఇస్లామీ హింద్ జగిత్యాల స్థానిక అమీరుగా ఉన్న మహ్మద్ షోయబ్ ఉల్ హక్ తాలిబ్ ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ మరియు ఇతరులకు రంజాన్ మాసం మహత్తం గురించి ఒక పుస్తికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అందరికీ పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహ్మద్ షోయబ్ ఉల్ హక్ తాలిబ్ (అమీర్, జమాత్ఎ ఇస్లామీ హింద్ జగిత్యాల), హరి చరణ్ రావు, దామోదర్ రావు, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా టీఎన్జీఓల సంఘం తరఫున జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు , ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరినీ ఘనంగా సన్మానించి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వారి సంక్షేమానికి టీఎన్జీవో సంఘం చేస్తున్న కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత, వారి హక్కుల పరిరక్షణ,మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వివరిస్తూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారని మహిళా ఉద్యోగులందరిని ప్రోత్సహిస్తూ వారి ప్రయోజనాల కోసం టీఎన్జీవో సంఘం ఎల్లప్పుడు పాటుపడుతుందని, రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ గారు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని గార్ల ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించబడతాయని తెలుపుతూ, కార్యక్రమానికి విచ్చేసిన మహిళా ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు యం.డి.వకీల్, విజయలలిత, టీఎన్జీవో జిల్లా నాయకులు మహమూద్, సాహెబ్ బాబు, రవిచంద్ర, రాజేశం, సుగుణాకర్, శ్రీనివాస్, మమత, శ్రావణి, ఇంద్రజ, విజయలక్ష్మి, రాజశ్రీ, శైలజ, ఈడిఎం.మమత, సృజన్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు చంద్రయ్య, అరుణ, నారాయణ, ముజాహిద్ ఖాన్, మహిళా ఉద్యోగులు ఆమని, పద్మ, లలిత, అపర్ణ, కళ్యాణి, కవిత, ప్రియదర్శిని, జయసుధ, శ్రావణి, పద్మావతి, శ్రీలక్ష్మి, శైని మాత్యు, భాగ్య లక్ష్మి, లావణ్య, లత, నీలిమ, అనురాధ, కళావతి, సురేఖ, గంగాజమున, అనిత, రాజశ్రీ, రమాదేవి, దామిని, రుక్మిణి, అనూష, స్వప్న, సరిత, పద్మావతి, స్నేహలత, మమత, షాకతున్నిసా, సుమీరా పర్వీన్, నాదీమా, రాజమ్మ, సుజాత, సబా, ఉద్యోగులు పాల్గొన్నారు

## మద్యం మత్తులో బైక్ నడిపి యువకుడి మృతి

నిందితుడికి 8 ఏళ్ల జైలు బైక్ యజమానికి రూ.20 వేల జరిమానా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మద్యం సేవించి నిరక్ష్యంగా వాహనం నడిపి ఒక యువకుడి ప్రాణం తీసిన కేసులో జగిత్యాల కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 8 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు, లైసెన్స్ లేని వ్యక్తికి వాహనం ఇచ్చిన బైక్ యజమానికి రూ.20 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి రత్న పద్మావతి తీర్పు వెలువరించారు.వివరాలు ఇలా ఉన్నాయి 2022 ఆగస్టు 9న మెట్‌పల్లి మండలం వెంపేట గ్రామానికి చెందిన మరంపెల్లి నవీన్ కుమార్ మద్యం సేవించి,తన బంధువు మరంపెల్లి అంజయ్యకు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బైక్‌ను తీసుకొని అతివేగంగా యూసుఫ్‌నగర్ వైపు వెళ్లాడు.అతిగా వేగంగా వస్తున్న నవీన్ యూసుఫ్‌నగర్ క్రాస్ రోడ్ వద్ద ఎదురుగా వస్తున్న హెచ్‌ఎఫ్ డీలక్స్ బైక్‌ను ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో గుండంపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి సాగర్ అక్కడికక్కడే మృతి చెందగా, అతని తల్లి లక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటనపై మృతుడి తండ్రి శివరాత్రి రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. శ్రీను కేసును దర్యాప్తు చేసి,నిందితుడి రక్త నమూనాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు.పరీక్షల్లో నిందితుడు మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా వాహనం ఇచ్చినందుకు బైక్ యజమానిపై కూడా అభియోగాలు నమోదు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు.సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి మంగళవారం రోజున నిందితుడు ఏ వన్. నవీన్ కుమార్ 8 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,10,000 రూపాయల,జరిమానా, ఏ టూ అంజయ్య లైసెన్స్ లేని వ్యక్తికి బైక్ ఇచ్చినందుకు 20,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## నేటి యువతే దేశానికి అమూల్యమైన సంపద

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నేటి యువత దేశానికి అమూల్యమైన సంపాదన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.యువత మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతికథను అందిపుచ్చుకోవాలి ప్రతి విద్యార్థి మూస పద్ధతిలో కాకుండా వైవిధ్యంగా ఆలోచన చేసి నూతన సాంకేతికతను నేర్చుకోవాలి అప్పుడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత వృత్తి విద్యారంగాల్లో ఉపాధి అవకాశాలు పొందడానికి జగిత్యాల పట్టణంలో 36 కోట్లతో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది ఐటీఐ నాక్ కేంద్రానికి 1 కిలోమీటర్ల దూరంలో ఏటీసీని ఏర్పాటు చేయడం జరిగింది.యువత ప్రపంచంతో పోటీపడాలని ఉద్దేశంతోనే టాటా కంపెనీ తో కలిసి ఏటీసీ కేంద్రాలను రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. యువత ఇట్టి కోర్సు లను సద్వినియోగం చేసుకోవాలి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏటీసీ కేంద్రాలలో 15 రోజుల స్వల్పకాలిక కోర్సులను విద్యార్థుల కోసం అందించడం అభినందనీయం అన్నారు.

## జూమ్ మీటింగ్ ద్వారా .. పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను రాయబోయే విద్యార్థులకు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పలు సూచనలు, సలహాలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జూమ్ మీటింగ్ ద్వారా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరు కావాలని సూచించారు.పరీక్షలకు ముందు సరైన పద్ధతిలో పునశ్చరణ చేసుకోవాలని, సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.ప్రశ్న పత్రాన్ని జాగ్రత్తగా చదివి సమాధానాలను స్పష్టంగా, క్రమబద్ధంగా రాయాలని, పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ఆత్మస్థైర్యం తో పరీక్ష రాయాలని విద్యార్థులకు సూచించారు.పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిలాంటిదని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. విద్యార్థులందరు అత్యుత్తమ ఫలితాలు సాధించి మీ తల్లిదండ్రులకు, మీ పాఠశాలలకు, మన జిల్లాకు, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె. రాము , తదితరులు పాల్గొన్నారు.